

ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

# ధాన్యం కొనుగోళ్లలో.. జాప్యం చేయొద్దు

- అధికారులకు అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశాలు..!
- కొల్తూర్‌లోని వెంకటరమణ రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీలు..
- వాహనాల అన్‌లోడింగ్ వేగవంతం చేయాలని ఆదేశం..
- హమాలీల సంఖ్య పెంచాలని సూచించిన అదనపు కలెక్టర్..
- పెండింగ్ అక్‌నాలెడ్జ్‌మెంట్‌లను వెంటనే జారీ చేయాలని స్పష్టం..
- అదనపు గోడౌన్‌లు గుర్తించి కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశం..



రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 10:** ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి అధికారులకు, మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి బుధవారం జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి కొల్తూర్‌లోని వెంకటరమణ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా మిల్లులో కొనసాగుతున్న ధాన్యం దిగుమతి, అన్‌లోడింగ్, నిల్వల ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు.. అనంతరం మిల్లర్లతో సమావేశమై కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే వాహనాలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మిల్లుల వద్ద వాహనాలు ఎక్కువసేపు వేచి ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.. అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. మిల్లర్ అక్‌నాలెడ్జ్‌మెంట్ (ధాన్యం స్వీకరణ రసీదు)లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే జారీ చేయాలని, ధాన్యం దిగుమతి ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వాహనాల నిల్వ, అన్‌లోడింగ్, రసీదు జారీ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని చెప్పారు..

### ధాన్యం నిల్వలపై ఆరా..

మిల్లులో ధాన్యం నిల్వ పరిస్థితులు, హమాలీల అందుబాటు, వాహనాల కదలికలను స్వయంగా పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని మిల్లర్లకు స్పష్టం చేశారు.. అనంతరం బొమ్మరాశిపేట లోని గోడౌన్‌ను పరిశీలించిన ఆయన, ఇప్పటివరకు దిగుమతి అయిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, కొనుగోలు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన అదనపు గోడౌన్‌లను వెంటనే గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు..







డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలనలో హౌసింగ్ బోర్డు ఎండి వి.పి గౌతమ్, కలెక్టర్ మను..


దుండిగల్ 2 బిహెచ్‌కేలో పెండింగ్ పనులు, మౌలిక సదుపాయాలపై సమీక్ష..




- దుండిగల్-గండిమైసమ్మ మండలంలో హౌసింగ్ బోర్డు ప్రత్యేక కార్యదర్శి పర్యటన..
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి, వి.పి.గౌతమ్ కాలనీల సందర్శన..
- ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు మరోసారి నోటీసులు..
- నివాసం ఉండకపోతే, కేటాయించిన 2 బిహెచ్‌కే రద్దు చేస్తామని హెచ్చరిక..
- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు..
- దుండిగల్, బౌరంపేట్ 2 బిహెచ్‌కేలో, అధికారులు విస్తృత పర్యటన..


లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు..

# డబుల్ బెడ్‌రూం ఇళ్లపై... ప్రభుత్వం కఠిన నిర్ణయం

## 5 కి.మీ పరిధిలోని వారికే కేటాయింపు.. నివసించని లబ్ధిదారులకు నోటీసులు..



### డబుల్ బెడ్‌రూం ఇళ్లపై.. ప్రభుత్వం తాజా నిర్ణయం..

దుండిగల్ ఫేజ్-2 కాలనీలో కొనసాగుతున్న నిర్మాణ పనులను హౌసింగ్ బోర్డు ఎండి వి.పి.గౌతమ్ పరిశీలించారు.. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా 2బిహెచ్‌కే ఇళ్ల కేటాయింపులపై ప్రభుత్వం తీసుకున్న తాజా విధాన నిర్ణయాన్ని ఆయన వివరించారు. కాలనీలకు సమీపంలోని 5 కిలోమీటర్ల పరిధిలో నివసించే అర్హులకు మాత్రమే ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందన్నారు.. ప్రజాపాలన కార్యక్రమంలో ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో సొంతిళ్ళు, ఇంటి స్థలం లేని ఎల్-2 జాబితా అర్హులను గుర్తించేందుకు రెవెన్యూ, హౌసింగ్ శాఖల అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు.. గండిమైసమ్మ ప్రాంతంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించిన ఆయన, వివరాలను యాప్‌లో సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.. సర్వే పనులను త్వరగా పూర్తి చేసి, అర్హుల ఎంపిక ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ మను చౌదరికి సూచించారు.. ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం. చైతన్యకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయకుమార్, హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ జి.వి. రమణారెడ్డి, జిల్లా హౌసింగ్ పీడీ రమణమూర్తి, ఇంజనీర్ పి.వి. రవీందర్ తోపాటు రెవెన్యూ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 10:** రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో లబ్ధిదారులు తప్పనిసరిగా నివసించేలా చర్యలు చేపట్టాలని హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇళ్లు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయంలో నివాసం ఉండని లబ్ధిదారులకు మరోసారి నోటీసులు జారీ చేయాలని సూచించారు.. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి బౌరంపేట, గండిమైసమ్మ, దుండిగల్ ప్రాంతాల్లోని 2బిహెచ్‌కే సముదాయాలు సందర్శించిన ఆయన, నిర్మాణ పనులు, మౌలిక వసతుల పురోగతిని పర్యవేక్షించారు.. డబుల్ బెడ్‌రూం ఇళ్ళలో నివసిస్తున్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.. దుండిగల్ ఫేజ్-1 డబుల్ బెడ్‌రూమ్‌ల కాలనీలో పర్యటనలో, ఇళ్లు కేటాయించిన పలువురు లబ్ధిదారులు నేటికీ అక్కడ నివాసం ఉండడం లేదని గుర్తించారు.. వారందరూ వెంటనే కాలనీల్లోకి తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఇళ్ల కేటాయింపులను రద్దు చేస్తామని మరోసారి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు భారీ వ్యయంతో ఈ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని హౌసింగ్ బోర్డు ఎండి గౌతమ్ ఐఏఎస్ పేర్కొన్నారు.. వేలాది మంది అర్హులు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, కేటాయించిన ఇళ్లలో నివసించని వారి కేటాయింపులను, తక్షణమే రద్దు చేసి, అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు..



# హైవేలపై దోపిడీలు.. అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్



మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ ప్రెస్‌మీట్..

- మద్నూర్, జుక్కల్, నిజాంసాగర్ పరిధిలో మూడు కేసులు ఛేదించిన పోలీసులు..
- ముగ్గురు నిందితులు రిమాండ్‌కు తరలింపు..
- 2 బైకులు, 4 మొబైల్ ఫోన్లు, 3 కత్తులు స్వాధీనం..
- సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్‌తో కేసు ఛేదించిన పోలీసులు..
- మూడు జిల్లాల్లో మూడు కేసులు ఛేదించి.. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు..

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

హైవేలపై ప్రయాణించే సమయంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించినా వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని డీఎస్పీ విఠల్ రెడ్డి ప్రజలకు సూచించారు.. వీలైనంత వరకు రాత్రి వేళల్లో ఒంటరి ప్రయాణాలు చేయకపోవడం మంచిదని పోలీసులు సూచించారు.. అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాను గుర్తించి, తక్కువ సమయంలో మూడు కేసులను ఛేదించిన బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ ఉస్మాన్‌తో పాటు కానిస్టేబుళ్లు విఠల్, విష్ణు, శ్రావణ్, శివ, శ్రీకాంత్ తదితరులను జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు..

**కామారెడ్డి జిల్లా, పెన్ పవర్, జూన్ 10:** జాతీయ రహదారులపై ఒంటరిగా ప్రయాణిస్తున్న వాహనదారులను లక్ష్యంగా చేసుకుని కత్తులతో బెదిరించి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేర ముఠాను కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.. మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా ప్రమేయం ఉన్న మద్నూర్, జుక్కల్, నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మూడు కీలక కేసులను పోలీసులు ఛేదించారు.. బుధవారం బాన్సువాడ డీఎస్పీ బి.విఠల్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్ఐ మోహన్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ ఉస్మాన్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు..

### కత్తులతో బెదిరించి హైవేపై దోపిడీలు..


ఈ నెల 2వ తేదీన మద్నూర్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి-161పై బైక్‌పై ప్రయాణిస్తున్న మహారాష్ట్ర రాష్ట్రం, దెగ్లూర్‌కు చెందిన షేక్ గౌస్‌ను అడ్డగించిన దుండగులు, కత్తితో బెదిరించి అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్, రూ.1,000 నగదును దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన షేక్ ఇలియాస్, మహమ్మద్ ఇస్మాయిల్ అలియాస్ జునైద్, సమీర్ షాలను అరెస్ట్ చేశారు.


### ఒకే రాత్రిలో మూడు దోపిడీలు..

పోలీసుల విచారణలో నిందితులు, జూన్ 1న రాత్రి నాందేడ్ నుంచి బైక్‌పై బయలుదేరి వరుస దోపిడీలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మద్నూర్ వద్ద షేక్ గౌస్‌ను దోచుకున్న అనంతరం, జుక్కల్ చౌరస్తా వద్ద వి.శ్రీనివాస్‌ను కత్తితో బెదిరించి మొబైల్ ఫోన్, రూ.300 నగదు లాక్కున్నారు. అదే రాత్రి నిజాంసాగర్ పరిధిలో చాకలి రాజు వద్ద నుంచి పల్సర్ మోటార్ సైకిల్‌ను దోచుకున్నట్లు పోలీసులు గుర్తించారు.. ఈ ఘటనలపై మద్నూర్, జుక్కల్, నిజాంసాగర్ పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### మరో దోపిడీకి యత్నిస్తుండగా పట్టుబడిన ముఠా..

పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే, నిందితులు సలబతుపూర్ సమీపంలో మరో వ్యక్తిని అడ్డగించి దోపిడీకి పాల్పడినట్లు సమాచారం అందింది.. దీంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.. అదే సమయంలో సలబతుపూర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మూడు దోపిడీ కేసుల్లో తమ ప్రమేయం ఉందని అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.. నిందితుల నుంచి మూడు కత్తులు, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు..




హైవేలపై దోపిడీలకు సంబంధించిన, ఏఐ ఊహా కార్టూన్ చిత్రాలు..

# ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ ..అభివృద్ధిని అడ్డుకుంటే ప్రతిపక్ష హోదా కూడా దక్కదు..:సీఎం రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో ఎఫ్ సీడీఏ బిల్డింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రేవంత్.. భవిష్యత్తులో టోక్యో, సింగపూర్‌లతో మన ఫ్యూచర్ సిటీ పోటీపడుతుందన్నారు.. రాబోయే 8 ఏళ్లలో ఫ్యూచర్ సిటీని పూర్తి చేసి చూపిస్తామని చెప్పారు. పెద్దరాక్షసుడు, పిల్లరాక్షసులు కలిసి... తెలంగాణ తలరాతను మార్చే ఫ్యూచర్ సిటీ ని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కడుపునిండా విషం, కళ్లనిండా నిప్పులతో ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని ఫైర్ అయ్యారు సీఎం. గుర్తుపెట్టుకోండి... ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామనే వారికి ఈ రాష్ట్రంలోనే ఫ్యూచర్ లేదు. భవిష్యత్తును రద్దు చేస్తామంటే... మీకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని హెచ్చరించారు రేవంత్. హైదరాబాద్ నగరాన్ని ఎంతో మంది అభివృద్ధి చేశారు కానీ.. ఈరోజు రాష్ట్ర ఆదాయానికే కీలకంగా మారిన సైబరాబాద్‌కు... రేపటి భవిష్యత్ కోసం ఈనాడే పునాది వేశామన్నారు. బంగారం కంటే సైబరాబాద్ పరిధిలోనే భూములకు విలువ ఎక్కువని అన్నారు రేవంత్. నాడు హైటెక్ సిటీ వద్దన్నారు, ఓఆర్ఆర్ వద్దన్నారు, ఎయిర్ పోర్ట్ వద్దన్నారని చెప్పారు. ఏడ్చేవాళ్లు ఎప్పుడూ ఏడుస్తున్నా అభివృద్ధి చేస్తామన్నారు.

నిన్న కురిసిన కేవలం రెండు గంటల వానకే సిటీ ఆగమైందన్నారు రేవంత్. కిలోమీటర్ ప్రయాణానికే గంటల సమయం పట్టింది. పదేళ్లు మేమే అభివృద్ధి చేశామన్నోళ్లు... ఈ సిటీ వరదపై సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నాలాలు, కుంటలు, చెరువులు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు సీఎం రేవంత్.

మేం గానీ, మా మంత్రులు గానీ గజం భూమైనా ఆక్రమించామా? గత పాలకులు దుర్మార్గుల్లా చెరువులు, పార్కులు కబ్జా చేశారని ఆరోపించారు రేవంత్. అంబర్ పేట్ చెరువును ఆక్రమించారు.. బతుకమ్మ కుంటలో 15 ఎకరాలను ఎడ్ల సుధాకర్ రెడ్డి లాంటి బీఆర్ఎస్ నేతలకు రాసిచ్చారని ఆరోపించారు. ఆ పాపపు కబ్జాల వల్లే... ఈరోజు చెరువుల్లో ఉండాల్సిన వరద రోడ్లపైకి వచ్చిందన్నారు. ఇదేనా మీ పదేళ్ల పాలన? మీరు అడ్డుకున్నా... అభివృద్ధి ఆగదు. కేవలం 170 రోజుల్లోనే బిల్డింగ్ నిర్మించి ప్రారంభించుకున్న చరిత్ర తమది అన్నారు రేవంత్.




02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## తమిళ పాలిటిక్స్‌లో బిగ్ ట్విస్ట్ : 'దళపతి'కి మద్దతు - 21 ఏఐడీఎంకే ఎమ్మెల్యేల పదవులు సేఫ్



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు రాజకీయాలలో ఊహించని సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి దళపతి విజయ్ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించి, పార్టీ విప్‌ను ధిక్కరించిన 21 మంది ఏఐడీఎంకే ఎమ్మెల్యేలకు ఊరట లభించింది. వారిపై ఎలాంటి అనర్హత వేటు వేయడం లేదని అసెంబ్లీ స్పీకర్ ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ పరిణామంతో ద్రవిడ రాజకీయంలో సమీకరణాలు మారుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 107 మంది ఎమ్మెల్యేల బలం, మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన టీవీకే అధినేత, దళపతి విజయ్ కి ఏఐడీఎంకే తిరుగుబాటు వర్గం జైకొట్టిన విషయం తెలిసిందే. దీంతో వారిపై అనర్హత వేటు వేయాలని ఏఐడీఎంకే అధిపతి పళనిస్వామి గత నెలలో స్పీకర్ కు లేఖ రాశారు. అయితే ఉన్నట్టుండి ఆయన తన లేఖను వెనక్కి తీసుకోవడం హాట్ టాపిక్ అవుతోంది.

### ఎమ్మెల్యేలకు తప్పిన గండం

పార్టీ లైన్ దాటి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేయడంతో 21 మంది ఎమ్మెల్యేల పదవులు ఊడిపోతాయనే ప్రచారం జోరుగా సాగింది. అయితే, స్పీకర్ ప్రభాకర్ తీసుకున్న తాజా నిర్ణయం వారికి పెద్ద లైఫ్ లైన్ ఇచ్చిందని అంటున్నారు. "ఆ 21 మంది ఎమ్మెల్యేలు తమ తప్పును తెలుసుకుని పశ్చాత్తాపం వ్యక్తం చేశారని ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అధికారికంగా లేఖ రాశారు. పార్టీయే వారిపై చర్యలను ఉపసంహరించుకోవాలని కోరడంతో, అనర్హత ప్రక్రియను నిలిపివేస్తున్నా" అని స్పీకర్ ప్రకటించారు. దీంతో దాదాపుగా నెల రోజులుగా కొనసాగుతున్న పొలిటికల్ హైడ్రామాకు ఫుల్ స్టాప్ పడినట్లు అయింది. కాగా, ఇప్పటికే రాజీనామా చేసిన మరో నలుగురు ఎమ్మెల్యేల పేర్లు మాత్రం ఇంకా పరిశీలనలోనే ఉన్నాయని స్పీకర్ వెల్లడించారు.

### విజయ్ ప్రభుత్వానికి లభించిన సుస్థిరత

ఈ పరిణామం ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వానికి కొండంత బలాన్ని ఇచ్చిందని అంటున్నారు. విప్ ధిక్కరించిన ఎమ్మెల్యేలపై వేటు పడి ఉంటే, అది ప్రభుత్వంపై పెద్దగా ప్రభావం చూపకపోయినా రాజకీయంగా కాస్త గందరగోళానికి దారితీసేదని అంటున్నారు. కానీ ఇప్పుడు విపక్ష ఎమ్మెల్యేల మద్దతు అధికారికంగానే కొనసాగే అవకాశం ఉండటంతో, ప్రతిపక్ష పార్టీ సైతం వెనక్కి తగ్గడంతో విజయ్ సర్కార్ ఐదేళ్ల కాలపరిమితికి ఎలాంటి ఢోకా లేదని, ప్రభుత్వానికి పూర్తి సుస్థిరత వచ్చిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది విజయ్ రాజకీయ వ్యూహ చతురతకు దక్కిన విజయంగా ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

### పళనిస్వామి ఎందుకు వెనక్కి తగ్గారు?

తమ పార్టీ విప్‌ను భేఖాతరు చేసిన ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఏఐడీఎంకే అధినేత పళనిస్వామి ఎందుకు వెనక్కి తగ్గారు? వారిని క్షమించాలంటూ స్పీకర్‌కు లేఖ రాయడం వెనుక ఉన్న అసలు కారణాలేంటి? అనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. పార్టీలో చీలిక భయాన్ని పోగొట్టడానికే పళనిస్వామి వెనక్కి తగ్గారని వ్యాఖ్యానిస్తున్నారు. ఒకేసారి 21 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే, వారు శాశ్వతంగా పార్టీకి దూరమవడమే కాకుండా, ఏఐడీఎంకే క్యాడర్‌లో పెద్ద చీలిక వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇప్పటికే అంతర్గత సమస్యలతో సతమతమవుతున్న పార్టీని మరింత బలహీనపర్చడం ఇష్టం లేకే ఈపీఎస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందని పరిశీలకులు చెబుతున్నారు.

తమిళనాడులో మారుతున్న రాజకీయ వాతావరణంలో అధికార పార్టీతో పూర్తిగా వైరాన్ని పెంచుకోవడం కంటే, కాస్త వ్యూహాత్మకంగా వ్యవహరించడమే మేలని పళనిస్వామి భావించి ఉండవచ్చునని అంటున్నారు. పార్టీ మారే ఉద్దేశం లేదని, కొన్ని స్థానిక పరిస్థితుల వల్లే అలా చేయాల్సి వచ్చిందని ఎమ్మెల్యేలు అధిష్టానాన్ని ఒప్పించడంలో సఫలమయ్యారని అంటున్నారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకుంటే విపక్ష హోదా కూడా కోల్పోయే ప్రమాదం ఉండటంతో ఈపీఎస్ యూటర్న్ తీసుకున్నట్లు సమాచారం. ఏదేమైనా, ఈ తాజా పరిణామంతో తమిళనాడులో తలెత్తిన రాజకీయ సంక్షోభం ప్రస్తుతానికి సద్దుమణిగిందని అంటున్నారు.

## బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూములకు విలువ ఎక్కువ: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** బంగారం కంటే రంగారెడ్డి జిల్లా భూములకు విలువ ఎక్కువని అన్నారు రేవంత్. ఫ్యూచర్ సిటీలో ఎఫ్ సీడీఏ బిల్డింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రేవంత్.. హైదరాబాద్ నగరాన్ని ఎంతో మంది అభివృద్ధి చేశారు.. కానీ ఈరోజు రాష్ట్ర ఆదాయానికే కీలకంగా మారిన సైబరాబాద్‌కు రేపటి భవిష్యత్ కోసం ఈనాడే పునాది వేశామన్నారు. నాడు హైటెక్ సిటీ వద్దన్నారు, ఓఆర్ఆర్ వద్దన్నారు, ఎయిర్ పోర్ట్ కూడా వద్దన్నారని గుర్తుచేశారు. ఏడ్చేవాళ్లు ఎప్పుడూ ఏడుస్తున్నా.. తాము అభివృద్ధి చేస్తామన్నారు రేవంత్. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో టోక్యో, సింగపూర్‌లతో మన ఫ్యూచర్ సిటీ పోటీపడుతుందన్నారు..రాబోయే 8 ఏళ్లలో ఫ్యూచర్ సిటీని పూర్తి చేసి చూపిస్తామని చెప్పారు. పెద్దరాక్షసుడు, పిల్లరాక్షసులు కలిసి... తెలంగాణ తలరాతను మార్చే ఫ్యూచర్ సిటీ ని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కడుపునిండా విషం, కళ్లనిండా నిప్పులతో ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని ఫైర్ అయ్యారు సీఎం. గుర్తుపెట్టుకోండి... ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామనే వారికి ఈ రాష్ట్రంలోనే ఫ్యూచర్ లేదు! భవిష్యత్తును రద్దు చేస్తామంటే... మీకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని హెచ్చరించారు.

# అక్కా.. కాస్త హైదరాబాద్ వీడియోలు చూడు! కవితను ఆడేసుకుంటున్న నెటిజన్లు





**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో నిన్న కురిసిన భారీ వర్షంతో నగరం అతలాకుతలమైంది. రోడ్లన్నీ జలమయం కావడం, డ్రైనేజీలు పొంగిపొర్లడంతో వాహనదారులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే, ఈ వర్షం ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య సోషల్ మీడియా వేదికగా రాజకీయ రచ్చకు దారితీసింది. ముఖ్యంగా టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితను టార్గెట్ చేస్తూ ఏపీకి చెందిన నెటిజన్లు పెద్ద ఎత్తున ట్రోలింగ్‌కు దిగారు.

### వారం క్రితం కవిత కామెంట్స్

వారం రోజుల క్రితం ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. 'పవన్ కళ్యాణ్ గారూ.. తెలంగాణ గురించి పక్కన పెట్టి, ముందు మీ సెక్రటేరియట్‌లోకి నీళ్లు రాకుండా చూసుకోండి' అంటూ ఆమె ఎద్దేవా చేశారు. అమరావతి, ఏపీ మౌలిక వసతులపై ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు అప్పట్లో ఏపీ కూటమి శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. సరిగ్గా వారం తిరగక ముందే హైదరాబాద్‌లో సీన్ రివర్స్ కావడంతో ఏపీ నెటిజన్లకు గట్టి ఆయుధం దొరికినట్లయిందని అంటున్నారు.

### మీమ్స్, వీడియోల జాతర

మంగళవారం కురిసిన వర్షానికి హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌తోపాటు పలు కీలక ప్రాంతాలు చెరువులను తలపించాయి. ఈ దృశ్యాలను రికార్డ్ చేసిన నెటిజన్లు, కవిత పాత వీడియోలను జత చేస్తూ సోషల్ మీడియాలో మీమ్స్ వరద పారిస్తున్నారు. 'చెరువులా మారిన రోడ్లు' వీడియోలను పోస్టు చేస్తూ కవితను ట్యాగ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ పరిసరాల్లో మోకాళ్లోతు నీటిలో కార్లు, బైకులు కొట్టుకుపోతున్న విజువల్స్‌ను షేర్ చేస్తూ.. "గంట వర్షానికే గ్లోబల్ సిటీ పరిస్థితి ఇదీ.. నువ్వు ఏపీ గురించి మాట్లాడతావా అక్కా?" అంటూ నెటిజన్లు కౌంటర్లు వేస్తున్నారు.

'ముందు మీ వెనకాల ఉన్న చెరువును చూసుకోండి కవితమ్మ' అంటూ హైదరాబాద్ జలమయమైన ఫొటోలను ట్యాగ్ చేస్తూ క్రియేట్ చేసిన మీమ్స్ ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. 'అక్కకు ఎవరైనా హైదరాబాద్ మునిగిన వీడియోలు చూపించండి' అనే ట్యాగ్‌లైన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై విపరీతంగా

సర్క్యులేట్ అవుతోందని చెబుతున్నారు. ఈ ట్రోలింగ్ కేవలం నెటిజన్లకే పరిమితం కాకుండా, పొలిటికల్ సర్కిల్స్‌లోనూ హాట్ టాపిక్‌గా మారింది. అమరావతిని, ఏపీ ప్రభుత్వాన్ని తక్కువ చేసి మాట్లాడే ప్రయత్నంలో కవిత సెల్ఫ్ గోల్ చేసుకున్నారా? అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరం అని చెప్పుకునే నాయకులు, ఇక్కడి డ్రైనేజీ వ్యవస్థను ఎందుకు సరిచేయలేకపోయారంటూ ఏపీ నెటిజన్లు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి వారం క్రితం కవిత విసిరిన విమర్శల బాణం.. ఇప్పుడు హైదరాబాద్ వర్షం రూపంలో ఆమెకే రివర్స్ లో అటాక్ చేసిందని వ్యాఖ్యానిస్తున్నారు.

# రేవంత్ కేబినెట్ కు కొత్త రూపు.. కసరత్తు షురూ

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో రేవంత్ సర్కార్ కొలువు తీరి రెండున్నరేళ్లు దాటుతోంది. ఖాళీలను భర్తీ చేయటం.. పని తీరు ఆధారంగా కొందరు మంత్రులకు ప్రమోషన్.. మరికొందరికి డిమోషన్ ఖాయమని చెబుతున్నారు. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరే వేళలో.. అధినాయకత్వం చెప్పినట్లే కేబినెట్ రూపురేఖలు ఉంటే.. త్వరలో జరిగే ప్రక్షాళన మొత్తం రేవంత్ ఇష్టానికి అనుగుణంగా ఉంటుందన్న మాట బలంగా వినిపిస్తుండటం గమనార్హం. గడిచిన రెండున్నరేళ్లలో కాంగ్రెస్ హైకమాండ్ వద్ద మార్కులు బాగా సంపాదించుకోవటమే కాదు.. పాలనలో ఆయనకు ఫ్రీహ్యాండ్ ఇవ్వాలన్న యోచనలో కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.



ఇందులో భాగంగా గడిచిన రెండున్నరేళ్లలో మంత్రుల పనితీరు.. వారిపై వస్తున్న ఆరోపణలు.. విమర్శలకు తగ్గట్లు.. మంత్రివర్గ ప్రక్షాళన ఉంటుందని చెబుతున్నారు. నిజానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు హడావుడిగా అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే విస్తరణ ఉంటుందన్న మాట వినిపించినా.. అది ఆచరణలోకి రాలేదు. ఇటీవల కాలంలో మారిన పరిణామాలు.. చోటు చేసుకుంటున్న పలు పరిస్థితులకు తగ్గట్లు కొత్త కేబినెట్ కసరత్తుకు రంగం సిద్ధమైనట్లుగా తెలుస్తోంది.

ఈ వాదనకు బలం చేకూరేలా పలు పరిణామాలు వేగంగా మారుతున్నాయి. మంత్రివర్గంలో చోటు కోసం ఇప్పటికే పలువురు ఆశావాహులు ఢిల్లీకి అదే పనిగా వెళ్లి వస్తున్నారు. అధిష్ఠానం ఆశీస్సులు కోరుకుంటూ.. తమ మనసులోని మాటను వారికి చెప్పుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల కాలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలు ఢిల్లీ పెద్దల్ని కలవటం ఉదాహరణగా చెప్పొచ్చు. కొత్త మంత్రివర్గం ఎలా ఉంటుందన్న దానిపై పెద్ద ఎత్తున విశ్లేషణలు మొదలయ్యాయి. ఉత్తర తెలంగాణకు చెందిన ఇద్దరు మంత్రులు.. దక్షిణ తెలంగాణకు చెందిన మంత్రి ఒకరికి మంత్రి పదవుల నుంచి తొలగించే వీలుందన్న మాట బలంగా వినిపిస్తోంది. అత్యంత కీలక పదవుల్లో ఉన్న ఇద్దరు మంత్రులకు శాఖల మార్పు షాక్ తప్పదని చెబుతున్నారు. ఇటీవల కాలంలో వీరిపై వస్తున్న పలు ఆరోపణలతో ఈ నిర్ణయాన్ని తీసుకునే వీలుందని తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ ఇచ్చే రిపోర్టు కూడా పలువురు మంత్రులపై ప్రభావం చూపుతుందన్న మాట బలంగా వినిపిస్తోంది.

కేబినెట్ 2.0లో ఇద్దరు లేదంటే ముగ్గురికి కొత్తగా కేబినెట్ లో చోటు దక్కుతుందని చెబుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా చూస్తే.. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయటంతో పాటు.. ఇద్దరు లేదంటే ముగ్గురికి ఉద్వాసన పలికే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లుగా తెలుస్తోంది. దీంతో.. కొత్త ముఖాల సంఖ్య ఐదు వరకు ఉండొచ్చన్నమాట వినిపిస్తోంది. నల్గొండ జిల్లాలో ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

ఇందులో భాగంగా ఎన్నికల వేళ రాజగోపాల్ రెడ్డికి మాట ఇచ్చినప్పటికి అమలు సాధ్యం కాకపోవటంతో ఆయనకు అవకాశం ఇస్తారని.. అదే సమయంలో ఆయన బ్రదర్ కోమటిరెడ్డికి కేబినెట్ నుంచి తొలగించే వీలుందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఎస్టీ లంబడా కోటాలో బాలూనాయక్ కు కేబినెట్ లో చోటు ఆశిస్తున్నారు. ఒకవేళ బాలునాయక్ కు అవకాశం కల్పిస్తే నల్గొండ జిల్లా నుంచి ముగ్గురికి మంత్రివర్గంలో చోటు లభించినట్లు అవుతుంది. అదే జరిగితే.. బాలునాయక్ కోరిక తీరే అవకాశం తక్కువగా చెప్పొచ్చు. కేబినెట్లో బలమైన సామాజిక వర్గంగా చెప్పే మున్నూరు కాపుకు చోటు లేకపోవటంతో.. ఆ సామాజిక వర్గానికి చెందిన ఒకరికి అవకాశం దక్కే వీలుందంటున్నారు.

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఈసారి మంత్రివర్గంలో తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే.. ఈ జిల్లా నుంచి మంత్రి పదవి ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గడ్డం ప్రసాద్ తో మిగిలిన వారి అవకాశాలు మూసుకుపోతాయి. పోటీకి చెక్ చెప్పాలంటే ఈ యాంగిల్ లో నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ముఖ్యమంత్రి రేవంత్ వద్ద ఉన్న కొన్ని కీలక శాఖలను కూడా బదిలీ చేసే వీలుందంటున్నారు. ముఖ్యమంత్రికి పని భారం తగ్గించి.. పాలన మీద మరింత ఫోకస్ చేసే ఆలోచనలో అధినాయకత్వం ఉందంటున్నారు. మొత్తంగా ఈ నెలాఖరులోపు మంత్రివర్గ పునర్విభజన ఉంటుందన్న మాట బలంగా వినిపిస్తోంది. మరేం జరుగుతుందో చూడాలి.

# బసవతారకం రజతోత్సవానికి ఇద్దరు సీఎంలు

**హైదరాబాద్ పెన్ పవర్:** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల ముగింపు సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఆసుపత్రి ఛైర్మన్, ప్రముఖ నటుడు శ్రీ నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. జూన్ 22వ తేదీన హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ నోవాటెల్ హోటల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలను ఆయన తెలియజేశారు. ఈ ముగింపు వేడుకకు కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి జె.పి. నడ్డా, భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరవుతారని బాలకృష్ణ తెలిపారు. వీరితో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశిష్ట అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.

సేవా పథంలో 25 ఏళ్లు.. భవిష్యత్‌పై కీలక ప్రకటనలు

2000వ సంవత్సరంలో తన తల్లిదండ్రులు స్వర్గీయ నందమూరి తారకరామారావు, శ్రీమతి బసవతారకం ఆశయాలకు అనుగుణంగా ఈ ఆసుపత్రిని ప్రారంభించామని బాలకృష్ణ గుర్తుచేసుకున్నారు. లాభాపేక్ష లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాన్సర్ రోగులకు సేవలందించడమే లక్ష్యంగా గత 25 ఏళ్లుగా సంస్థ పనిచేస్తోందన్నారు. గత సంవత్సర కాలంగా రజతోత్సవాల సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ వేడుకల ద్వారా గడిచిన కాలాన్ని సమీక్షించుకుంటూ, భవిష్యత్ కార్యాచరణను కూడా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రి ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో "నార్త్ బ్లాక్" నిర్మాణం, అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తుళ్లూరులో మరో నూతన ఆసుపత్రి నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ 25 ఏళ్ల ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. మీడియా సమావేశానికి ముందు, నందమూరి బాలకృష్ణ తన పుట్టినరోజును ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్యాన్సర్ బాధిత చిన్నారుల మధ్య జరుపుకున్నారు. సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను చిన్నారులతో కలిసి కట్ చేసి, వారికి పంచిపెట్టారు. అనంతరం వారికి ఆటబొమ్మలు, ఇతర బహుమతులు అందించి వారి ముఖాల్లో ఆనందం నింపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి పలువురు ఉదారంగా విరాళాలు అందించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ సీతారామారాజు అందించిన లక్ష రూపాయల విరాళాన్ని బాలకృష్ణ స్వీకరించారు. త్రివేణి, కృష్ణవేణి పాఠశాలల విద్యార్థులు క్యాన్సర్ రోగుల సహాయార్థం సేకరించిన రూ. 1,01,116 విరాళాన్ని ఆయకు అందజేశారు. చిన్న వయసులోనే విద్యార్థులు చూపిన సేవాగుణాన్ని బాలకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. అమరావతిలో నిర్మించనున్న ఆసుపత్రి కోసం శ్రీ కాకర్ల రాఘవేంద్ర రావు అందించిన రూ. 10 లక్షల చెక్కును కూడా ఆయన స్వీకరించారు. దాతలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బాలకృష్ణతో పాటు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికోటేశ్వర రావు, అకడమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


# హైడ్రా కమిషనర్ కు తలంటిన హైకోర్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై హైకోర్టు అసంతృప్తి కోర్టు ధిక్కరణ కేసుకు సంబంధించి 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. భూ వివాదాలకు సంబంధించిన కేసుల్లో న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను పదేపదే ధిక్కరించడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. వివాదాస్పద ఆస్తుల వ్యవహారంలో కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా వివాదాస్పద స్థలాల్లో సైన్ బోర్డుల తొలగింపు, యథాతథ స్థితి (స్టేటస్ కో) పాటించకపోవడం వంటి అంశాలను కోర్టు ప్రస్తావించింది. కమిషనర్ అనుసరిస్తున్న వైఖరి, ప్రక్రియాపరమైన లోపాలపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరణ ఇచ్చే అవకాశాన్ని వినియోగించుకోకపోవడాన్ని తప్పుబట్టింది. విచారణకు గైర్హాజరవుతూ మినహాయింపు కోరుతూ కనీసం అఫిడవిట్ కూడా దాఖలు చేయకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమని ఘాటు వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, 20 రోజుల వరకు బోర్డును ఎందుకు తొలగించలేదో, విచారణకు ఎందుకు హాజరు కాలేదో వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ధర్మాసనం విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. అనంతరం హైడ్రా తరపు న్యాయవాది అఫిడవిట్ సమర్పించడంతో వ్యక్తిగత హాజరు నుంచి కమిషనర్‌కు మినహాయింపునిచ్చింది. అయితే, దాఖలు చేసిన అఫిడవిట్ అసంపూర్తిగా, నిర్లక్ష్యంగా ఉందని అభిప్రాయపడిన కోర్టు.. మరింత సమగ్రమైన నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం రంగనాథ్ వృత్తిపరమైన కెరీర్‌పై ప్రభావం చూపుతుందని, ఈ విషయాన్ని ఆయనకు స్పష్టం చేయాలని న్యాయవాదికి సూచిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# విశాఖ ప్రమాదం కుటుంబ సభ్యులకు నష్టపరిహారం







**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపుతూనే ఉంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 9కి చేరింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పైడిరాజు అనే మరో ఉద్యోగి ఇవాళ ఉదయం ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో ప్లాంట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయిమరోవైపు ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలు వేగంగా అమలవుతున్నాయి. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బాధిత కుటుంబాలను పరామర్శించి, ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలు గడవకముందే మంత్రి లోకేశ్ చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం కింద రూ. 25 లక్షల చొప్పున చెక్కులను స్వయంగా అందించారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు, క్షతగాత్రులకు రూ. 10 లక్షలు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. దీనికి అదనంగా రెగ్యులర్ ఉద్యోగి కుటుంబానికి అన్ని ప్రయోజనాలు కలిపి రూ. 1.72 కోట్లు, ఒప్పంద ఉద్యోగి కుటుంబానికి రూ. 45 లక్షలు అందుతాయని వివరించారు. మృతుడు శాశ్వత ఉద్యోగి అయినా, ఒప్పంద ఉద్యోగి అయినా వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని, వారి పిల్లల చదువుల బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ఉక్కుశాఖ ఇప్పటికే త్రిసభ్య కమిటీని నియమించింది. బొకారో సెయిల్ డైరెక్టర్ ప్రియరంజన్ నేతృత్వంలోని ఈ కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశీలించింది. మరో రెండు రోజుల పాటు విశాఖలోనే ఉండి ప్రమాదానికి గల కారణాలను శోధించనుంది. ఈ దుర్ఘటన కారణంగా స్టీల్‌ప్లాంట్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. రెండు రోజుల పాటు ఉత్పత్తి నిలిచిపోవడంతో సుమారు రూ. 100 కోట్లు, యంత్ర పరికరాలు దెబ్బతినడం వల్ల మరో రూ. 20 కోట్లు, మొత్తంగా రూ. 120 కోట్లకు పైగా నష్టం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎస్ఎంఎస్-1లోని ఒక మిషన్ ఆగిపోగా, మిగిలిన ఐదు మిషన్లతో ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# చిన్నారి ప్రశ్న.. ఇప్పటికైనా పేరెంట్స్ లో మార్పు వస్తుందా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉద్యోగం చేసే ప్రతి తల్లికీ కెరీర్‌ను, పిల్లలను బ్యాలెన్స్ చేయడం పెద్ద సవాలే. సరిగ్గా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్న హైదరాబాద్‌కు చెందిన లావణ్య అనే వర్కింగ్ మదర్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ఎమోషనల్ స్టోరీ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆఫీస్ పనుల్లో బిజీగా ఉండి కొడుక్కి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయిన ఆమెకు, ఆ చిన్నారి అడిగిన ఒక్క ప్రశ్న షాక్ అయ్యేలా చేసింది. ఆ ప్రశ్న ఎందరో తల్లిదండ్రుల కళ్లు తెరిపిస్తోంది. ఆ వివరాలు ఇలా వున్నాయి.

**ఒక చిన్న కోరిక.. ఒక చిన్న పొరపాటు:**

లావణ్య వద్దనం ఇన్‌స్టాగ్రామ్‌లో తరచూ పేరెంటింగ్, లైఫ్ రిలేటెడ్ విషయాలను షేర్ చేస్తూ ఉంటారు. ఒకరోజు ఉదయం ఆమె కొడుకు స్కూల్‌కి వెళ్లేముందు ఒక చిన్న రిక్వెస్ట్ చేశాడు. "అమ్మా, నేను స్కూల్ నుంచి వచ్చిన తర్వాత మనిద్దరం కలిసి ఒక గ్రీటింగ్ తయారు చేద్దాం" అని చిన్నారి చెప్పాడు. ఇక దానికి ఆమె సరేనని చెప్పి ఆఫీస్‌కి వెళ్ళిపోయింది. కానీ, సాయంత్రం ఆఫీస్‌లో పని ఎక్కువైపోవడంతో ఆమె అనుకున్న సమయానికి ఇంటికి రాలేకపోయింది.

**కొడుకు వేసిన ఆ ఒక్క ప్రశ్న:**

ఆఫీస్ పని ముగించుకుని, ఆలస్యంగా కొడుకును తీసుకుని ఇంటికి వచ్చేసరికి చాలా టైమ్ అయిపోయింది. అయితే, ఎప్పుడూ అల్లరి చేసే కొడుకు ఆ రోజు చాలా సైలెంట్‌గా, మూడీగా ఉండటం లావణ్య గమనించింది. "ఏమైంది నాన్నా? ఎందుకు అలా ఉన్నావు?" అని ప్రేమగా అడిగింది. దానికి ఆ చిన్నారి చాలా మెచ్యూర్డ్‌గా ఒక ప్రశ్న వేశాడు.. "అమ్మా, నీకు నేనెక్కువ? లేక నీ ఆఫీస్ ఎక్కువ?" అని అడిగాడు. ఆ ప్రశ్నకు ఆమె ఒక్కసారిగా షాక్ అయిపోయింది.

**గుండెను పిండేసిన సమాధానం:**

ఆ చిన్నారి అడిగిన ప్రశ్నకు లావణ్య వెంటనే తేరుకుని.. "నువ్వే నా ప్రపంచం నాన్నా, నీకంటే ఆఫీస్ ముఖ్యం కాదు" అని గట్టిగా చెప్పింది. దానికి ఆ బాబు "సరే అమ్మ" అని సింపుల్‌గా చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఇక బాబు మామూలుగానే వెళ్ళిపోయినా, ఆ ప్రశ్న మాత్రం లావణ్య మనసులో అలానే ఉండిపోయింది. రాత్రి బాబు పడుకునే ముందు ఆమె మళ్లీ ఆ టాపిక్ తీసి, ఆఫీస్ బాధ్యతల వల్ల కొన్నిసార్లు లేట్ అవుతుందని ఎంతో ప్రేమగా వివరించింది.

**పిల్లలతో కష్టాలను పంచుకోవాలి:**

ఈ అనుభవంతో లావణ్య ఒక గొప్ప విషయాన్ని గ్రహించింది. అదేంటంటే, తల్లిదండ్రులు పడే కష్టాలను, ఆఫీస్ బాధ్యతలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలి. అప్పుడే వాళ్లకు మన పరిస్థితి అర్థమవుతుందని ఆమె లెస్సన్ నేర్చుకుంది. లేదంటే ఆఫీస్ పనుల కోసమే అమ్మానాన్నలు తమను దూరం పెడుతున్నారని పిల్లలు ఫీలయ్యే ప్రమాదం ఉంది. ఇక ఈ విషయాన్ని ఆమె వీడియో రూపంలో పెడితే వేలాది మంది పేరెంట్స్ కనెక్ట్ అయ్యారు.

డబ్బులు సంపాదించడం, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడటం ఎంత ముఖ్యమో.. వాళ్లకు మన సమయాన్ని ఇవ్వడం కూడా అంతే ముఖ్యం. పిల్లలకు మనం కొనిచ్చే ఖరీదైన బొమ్మలకంటే, మన పక్కన ఉండి వాళ్లతో గడిపే కొన్ని క్షణాలే వాళ్లకు కొండంత ఆనందాన్ని ఇస్తాయి. "రోజు చివరిలో పిల్లలకు కావాల్సింది మన ప్రేమ మాత్రమే" అంటూ లావణ్య చెప్పిన మాట అక్షర సత్యం. ఈ స్టోరీ చదివాకైనా ప్రతి ఒక్కరూ పిల్లల కోసం కాస్త సమయాన్ని కేటాయించాలని కోరుకుందాం.

## సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**హైదరాబాద్ పెన్ పవర్:** బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రహదారి భద్రత అవగాహన సదస్సుకు తెలంగాణ రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీ శిఖా గోయల్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ప్రారంభంలో రహదారి భద్రతపై అవగాహన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం 'కనువిప్పు' బృందం ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా ప్రమాణాలు, ఉల్లంఘనలపై ఆలపించిన చైతన్య గీతాలు సదస్యులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డీజీపీ శిఖా గోయల్ ప్రారంభించారు.

రాష్ట్రంలో ఏటా 8,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం ఆందోళనకరం, డీజీపీ శిఖా గోయల్. ముఖ్య అతిథి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీ శిఖాగోయ్ మాట్లాడుతూ. సమాజంలో జరుగుతున్న నేరాల కంటే రహదారి ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఏడాదికి సగటున 800 హత్యలు జరుగుతుంటే,దాదాపు 8,000 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందులో అత్యధిక ప్రమాదాలు గ్రామీణ ప్రాంతాల రోడ్లపైనే జరుగుతున్నాయి. అతివేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పు తెస్తున్నారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరం. సురక్షితంగా ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యం చేరాలనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి.

సదస్సులో డీజీపీ నేరుగా సారుప్యులతో, ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. హెల్మెట్ ధరించడమే కాకుండా దాని స్ట్రాప్ ను ఖచ్చితంగా లాక్ చేసుకోవాలని వివరించారు. ప్రజలు అడిగిన పలు ట్రాఫిక్ ఉల్లంఘనల ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు.

అనంతరం అర్హులైన లబ్ధిదారులకు డీజీపీ చేతుల మీదుగా ఉచిత కంటి అద్దాలు, మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. అలాగే ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రెండేళ్ల ఎన్డీఏ పాలనలో రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి...

**హైదరాబాద్ పెన్ పవర్:** రెండేళ్ల ఎన్డీఏ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని, అభివృద్ధికి ప్రతీకగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని పొందారని, తెలుగు ప్రజలందరూ అన్నగా పిలుచుకునే మహనీయుడు ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలనకు పునాది పడిందని బుధవారం బద్వేల్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్ల ఎన్డీఏ పాలనలో నియోజకవర్గ స్థాయిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. అభివృద్ధి, గ్రామ, గ్రామాన రహదారులు,డ్రైనేజీల నిర్మాణం, టూరిజం అభివృద్ధి, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు తదితర అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.గ్రామ, గ్రామాన రహదారులు,డ్రైనేజీల నిర్మాణం, రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు తదితర అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పింఛన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు పథకం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న చేయూత మొదలైన సంక్షేమ పథకాల గురించి వివరించి, లబ్ధిదారుల అనుభవాలను తెలుసుకున్నారు. ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నట్లు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు పత్రికా విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు

## హోటల్ యజమానులు వజ్ర అన్వేషకులకు బస వసతులు కల్పించరాదు...

**హైదరాబాద్ పెన్ పవర్:** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామ సరిహద్దులలో గల హోటల్ యజమానులకు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున బుధవారం రోజున కౌన్సిలింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వజ్రాల అన్వేషణ కొరకు వచ్చిన ప్రజలు హోటళ్ల నందు వసతులను కల్పించడం ద్వారా వారు నెలల తరబడి ఇక్కడే ఉంటూ పంట పొలాలలో తిరుగుతూ పంటలను తీవ్రంగా నష్టపరిచి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్సై తెలియజేశారు.ఇలా రైతులకు నష్టం జరగడం ద్వారా హోటల్ యజమానులు కూడా పరోక్షంగా కారణమవుతున్నారని ఎస్సై హోటల్ యజమానులకు తెలియజేశారు. అదేవిధంగా హోటల్ నందు ఏటువంటి అసాంఘిక కార్యకలాపాలను చోటు ఇవ్వకుండా హోటల్ వ్యాపారాన్ని సజావుగా చేసుకోవాలని,ఏవైనా అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మల్లికార్జున వారిని హెచ్చరించారు.అదేవిధంగా రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్న వజ్ర అన్వేషకులు సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మి ఇక్కడికి వచ్చి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా ఉండాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హోటల్ యజమానులు,జొన్నగిరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి పట్టణంలో ఈనెల 12న వైసీపీ నిరసన...

**హైదరాబాద్ పెన్ పవర్:** తాడిపత్రి పట్టణంలో ఈనెల 12న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున నిరసన చేపట్టనున్నారు. వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు పట్టణ వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజకవర్గ వైసీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలో ఈనెల 12న వైసిపి కార్యాలయం నుండి వైయస్సార్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టనున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కావున నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన వైసిపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి వైసిపి మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాబర్ట్, ఎర్రగుంట్లపల్లి వై నాగేశ్వర్ రెడ్డి, బోడాయిపల్లి ఆర్ సి ఓబుల్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో దుమ్ము దుమారం----
## ప్రయాణికులకు ఇబ్బందులు

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో దుమ్ము సమస్య తీవ్రంగా మారింది. బస్సులు రాకపోకలు సాగించే ప్రాంతంలో రోడ్డు దెబ్బతిని మట్టి, బయటకు రావడంతో వాహనాలు తిరిగిన ప్రతిసారీ భారీగా దుమ్ము లేస్తోంది.దుమ్ము కారణంగా ప్రయాణికులు, వ్యాపారులు, బస్టాండ్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు శ్వాస సంబంధిత సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న ప్రాంతాలకు మరమ్మతులు చేపట్టాలని, తరచూ నీటిని చల్లే ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కార్యకర్తలకు ఆశలు ఆకాంక్షలుశీ డవా

**హైదరాబాద్ పెన్ పవర్:** కార్యకర్త అనేవాడు ఎన్ని సంవత్సరాలైనా చకోర పక్షుల్లాగా అధికారం వచ్చేదాకా తగు సమయం కోసం కాపలా కాస్తారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేస్తాడు అలాగని తొందరపడకుండా వచ్చేదాకా వెయిట్ చేస్తాడు అధికారంలోకి వచ్చాక తిరిగి చూసుకుంటే 5ఏళ్ళు అయిపోతుంది మనం ఎక్కడున్నామో అని ఆలోచించుకునే లోపే 5ఏళ్ళు పూర్తి అవుతాయి ఇంకేముంది మళ్లీ ఎన్నికలు తెగించి పోరాటం పార్టీ కోసం పని చేయటం. కార్యకర్తలకు కూడా ఆశలు ఆకాంక్షలు గొప్పగా ఉంటాయి అన్ని నెరవేరకపోయినా కొన్ని సాధించుకునేందుకు ప్రయత్నం చేస్తాడు ఆ సమయంలో బంధువుల నెపంతోనూ కులం నెపంతోనూ పరపతి వలన కార్యకర్తకు పని జరగకుండా చేస్తే ఆ సమయంలో వానికి వచ్చే కోపం అంతా ఇంతా కాదు బయటపడడు అలాగని మరో పార్టీలోకి వెళ్ళలేడు నరకం అనుభవిస్తారు. అప్పుడే పార్టీపై ద్వేషం పెంచుకొని మరో పార్టీకి సహకరించక పోయిన నాకెందుకులే అంటూ అన్ని మూసుకొని ఉండిపోతాడు. అలా కార్యకర్తలు ఉండిపోతే ఏ పార్టీ మనుగడ కూడా సాగించలేదు ఏ నియోజకవర్గ స్థాయి నాయకుడు పోలింగ్ బూతులు మేనేజ్ చేయలేడు ఆయా గ్రామాల్లో నాయకులు కేవలం ఒకరిద్దరే ఉంటారు పంచాయతీలో పోలింగ్ బూతుల్లో కార్యకర్త చేసే సాహసం నాయకులు చేయలేడు దీంతో పార్టీ బలహీనమై ఓటమికి దారి తీస్తుంది రెండేళ్లుగా కార్యకర్తలు రగిలిపోతున్న వారికి రూపాయి పని కూడా చేసింది కూడా లేదు పార్టీకి కార్యకర్త లే బలం ఇది తెలుగుదేశం కార్యకర్తల పార్టీ అంటూ నారా లోకేష్ చెప్తుంది బాగానే ఉన్నా కిందిస్థాయిలో కార్యకర్తలు తీవ్రమైన అసమ్మతితో ఉన్నారు ఒక్కసారి ఎమ్మెల్యే దగ్గరకు ఇన్చార్జి దగ్గరకు కార్యకర్త వెళ్లి పని చేయించుకోలేకపోతే గతంలో లాగా కాకుండా సిగ్గుతో అటువైపు వెళ్లడానికి కూడా ఇష్టపడకుండా ఇంటి దగ్గరే ఉండిపోతున్నారు. ప్రస్తుతం బద్వేల్

# ప్రపంచ ఫుట్‌బాల్ సమరానికి తెరలేపిన ఫిఫా వరల్డ్ కప్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫిఫా వరల్డ్ కప్--2026 రేపటి నుంచి జూన్ 11 ప్రారంభం కానుంది. జులై 19 వరకు సాగే ఈ మెగా టోర్నమెంట్ ఫుట్‌బాల్ ప్రేమికులకు నెలకుపైగా వినోదాన్ని పంచనుంది. ఈసారి అమెరికా సంయుక్త రాష్ట్రాలు, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తుండటం విశేషం. మూడు దేశాలు కలిసి నిర్వహిస్తున్న తొలి వరల్డ్ కప్ ఇదే కావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.

ఈ టోర్నమెంట్ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుంది. గతంలో 32 జట్లతో నిర్వహించిన ప్రపంచకప్‌లో ఈసారి 48 జట్లు బరిలోకి దిగుతున్నాయి. దీంతో మొత్తం మ్యాచ్‌ల సంఖ్య కూడా 64 నుంచి 104కు పెరిగింది. అమెరికా, మెక్సికో, కెనడాలోని 16 వేదికల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రారంభ మ్యాచ్ మెక్సికో సిటీలోని ప్రసిద్ధ ఎస్టాడియో అజ్టెకా స్టేడియంలో జరగగా.. ఫైనల్ పోరు జులై 19న న్యూయార్క్ సమీపంలోని మెట్‌లైఫ్ స్టేడియంలో నిర్వహించనున్నారు.

**కొత్త ఫార్మాట్‌తో మరింత ఉత్కంఠ**

48 జట్లను 12 గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు మూడు మ్యాచ్‌లు ఆడుతుంది. ప్రతి గ్రూపు నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లతో పాటు, అన్ని గ్రూపుల్లో అత్యుత్తమంగా నిలిచిన ఎనిమిది మూడో స్థాన జట్లు కూడా నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. దీంతో మొత్తం 32 జట్లు రౌండ్ ఆఫ్ 32లో పోటీపడతాయి. ఈ కొత్త ఫార్మాట్ కారణంగా పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది.


**ఫేవరెట్లుగా స్పెయిన్, ఫ్రాన్స్, ఇంగ్లాండ్**

ప్రస్తుత ఫామ్, జట్ల బలం, యువ ఆటగాళ్ల ప్రతిభ ఆధారంగా స్పెయిన్‌ను ఈసారి టోర్నీకి ప్రధాన ఫేవరెట్‌గా విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఫ్రాన్స్, ఇంగ్లాండ్ జట్లు కూడా టైటిల్ రేసులో బలంగా కనిపిస్తున్నాయి. అదేవిధంగా బ్రెజిల్, పోర్చుగల్, డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా జట్లను కూడా విస్మరించలేమని క్రీడా నిపుణులు చెబుతున్నారు.

**భారత్‌కు మరోసారి నిరాశ**

ఈసారి కూడా భారత జట్టు వరల్డ్ కప్‌కు అర్హత సాధించలేకపోయింది. ఆసియా క్వాలిఫయర్స్‌లోనే భారత జట్టు పోటీ నుంచి నిష్క్రమించింది. అయినప్పటికీ దేశంలోని ఫుట్‌బాల్ అభిమానులు టోర్నీని ఆసక్తిగా వీక్షించేందుకు సిద్ధమవుతున్నారు. 48 జట్లు, మూడు దేశాల ఆతిథ్యం, 104 మ్యాచ్‌లు, సరికొత్త ఫార్మాట్‌తో ఫిఫా వరల్డ్ కప్--2026 ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో మరో మైలురాయిగా నిలవనుంది. రాబోయే 39 రోజుల పాటు ఫుట్‌బాల్ ప్రపంచం మొత్తం ఈ మహాసమరంపైనే దృష్టి సారించనుంది.

# చిన్నారి ప్రశ్న.. ఇప్పటికైనా పేరెంట్స్ లో మార్పు వస్తుందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉద్యోగం చేసే ప్రతి తల్లికీ కెరీర్‌ను, పిల్లలను బ్యాలెన్స్ చేయడం పెద్ద సవాలే. సరిగ్గా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్న హైదరాబాద్‌కు చెందిన లావణ్య అనే వర్కింగ్ మదర్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక ఎమోషనల్ స్టోరీ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆఫీస్ పనుల్లో బిజీగా ఉండి కొడుక్కి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయిన ఆమెకు, ఆ చిన్నారి అడిగిన ఒక్క ప్రశ్న షాక్ అయ్యేలా చేసింది. ఆ ప్రశ్న ఎందరో తల్లిదండ్రుల కళ్లు తెరిపిస్తోంది. ఆ వివరాలు ఇలా వున్నాయి.

**ఒక చిన్న కోరిక.. ఒక చిన్న పొరపాటు:**

లావణ్య వడ్డనం ఇన్‌స్టాగ్రామ్‌లో తరచూ పేరెంటింగ్, లైఫ్ రిలేటెడ్ విషయాలను షేర్ చేస్తూ ఉంటారు. ఒకరోజు ఉదయం ఆమె కొడుకు స్కూల్‌కి వెళ్లేముందు ఒక చిన్న రిక్వెస్ట్ చేశాడు. "అమ్మా, నేను స్కూల్ నుంచి వచ్చిన తర్వాత మనిద్దరం కలిసి ఒక గ్రీటింగ్ తయారు చేద్దాం" అని చిన్నారి చెప్పాడు.ఇక దానికి ఆమె సరేనని చెప్పి ఆఫీస్‌కి వెళ్ళిపోయింది. కానీ, సాయంత్రం ఆఫీస్‌లో పని ఎక్కువైపోవడంతో ఆమె అనుకున్న సమయానికి ఇంటికి రాలేకపోయింది.

**కొడుకు వేసిన ఆ ఒక్క ప్రశ్న:**

ఆఫీస్ పని ముగించుకుని, ఆలస్యంగా కొడుకును తీసుకుని ఇంటికి వచ్చేసరికి చాలా టైమ్ అయిపోయింది. అయితే, ఎప్పుడూ అల్లరి చేసే కొడుకు ఆ రోజు చాలా సైలెంట్‌గా, మూడీగా ఉండటం లావణ్య గమనించింది. "ఏమైంది నాన్నా? ఎందుకు అలా ఉన్నావు?" అని ప్రేమగా అడిగింది. దానికి ఆ చిన్నారి చాలా మెచ్యూర్డ్‌గా ఒక ప్రశ్న వేశాడు.. "అమ్మా, నీకు నేనెక్కువ? లేక నీ ఆఫీస్ ఎక్కువ?" అని అడిగాడు. ఆ ప్రశ్నకు ఆమె ఒక్కసారిగా షాక్ అయిపోయింది.

**గుండెను పిండేసిన సమాధానం:**

ఆ చిన్నారి అడిగిన ప్రశ్నకు లావణ్య వెంటనే తేరుకుని.. "నువ్వే నా ప్రపంచం నాన్నా, నీకంటే ఆఫీస్ ముఖ్యం కాదు" అని గట్టిగా చెప్పింది. దానికి ఆ బాబు "సరే అమ్మ" అని సింపుల్‌గా చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఇక బాబు మామూలుగానే వెళ్ళిపోయినా, ఆ ప్రశ్న మాత్రం లావణ్య మనసులో అలానే ఉండిపోయింది. రాత్రి బాబు పడుకునే ముందు ఆమె మళ్లీ ఆ టాపిక్ తీసి, ఆఫీస్ బాధ్యతల వల్ల కొన్నిసార్లు లేట్ అవుతుందని ఎంతో ప్రేమగా వివరించింది.


**పిల్లలతో కష్టాలను పంచుకోవాలి:**

ఈ అనుభవంతో లావణ్య ఒక గొప్ప విషయాన్ని గ్రహించింది. అదేంటంటే, తల్లిదండ్రులు పడే కష్టాలను, ఆఫీస్ బాధ్యతలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలి. అప్పుడే వాళ్లకు మన పరిస్థితి అర్థమవుతుందని ఆమె లెస్సన్ నేర్చుకుంది. లేదంటే ఆఫీస్ పనుల కోసమే అమ్మానాన్నలు తమను దూరం పెడుతున్నారని పిల్లలు ఫీలయ్యే ప్రమాదం ఉంది. ఇక ఈ విషయాన్ని ఆమె వీడియో రూపంలో పెడితే వేలాది మంది పేరెంట్స్ కనెక్ట్ అయ్యారు.డబ్బులు సంపాదించడం, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడటం ఎంత ముఖ్యమో.. వాళ్లకు మన సమయాన్ని ఇవ్వడం కూడా అంతే ముఖ్యం. పిల్లలకు మనం కొనిచ్చే ఖరీదైన బొమ్మలకంటే, మన పక్కన ఉండి వాళ్లతో గడిపే కొన్ని క్షణాలే వాళ్లకు కొండంత ఆనందాన్ని ఇస్తాయి. "రోజు చివరిలో పిల్లలకు కావాల్సింది మన ప్రేమ మాత్రమే" అంటూ లావణ్య చెప్పిన మాట అక్షర సత్యం. ఈ స్టోరీ చదివాకైనా ప్రతి ఒక్కరూ పిల్లల కోసం కాస్త సమయాన్ని కేటాయించాలని కోరుకుందాం.

# మినాక్షీపై ఎలాంటి కేసులు లేవు

**హైదరాబాద్ పెన్ పవర్:**

మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది బీజేపీ పన్నిన కుట్ర అని, ఆ పార్టీ 'సీట్ల దొంగతనానికి' పాల్పడిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక చీకటి రోజని, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారమీనాక్షి నటరాజన్‌పై తెలంగాణలో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓట్ల దొంగతనం తర్వాత ఇప్పుడు బీజేపీ సీట్ల దొంగతనానికి దిగిందని ఆరోపించారు. తెలంగాణకు చెందిన ఓ మాజీ కార్పొరేటర్ కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మధ్యప్రదేశ్‌లో రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు.ఈ వ్యవహారంపై జైరాం రమేష్ నేతృత్వంలోని కాంగ్రెస్ బృందం ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు ప్రయత్నించగా, వారిని అడ్డుకున్నారని సమాచారం. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే, ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని కాంగ్రెస్ అంతర్గత నేతలే తమకు అందించారని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి ఒకరు చెప్పడం గమనార్హం. మరోవైపు, ప్రతిపక్షాలను అణచివేసి, దేశంలో ఏక పార్టీ పాలనను స్థాపించడానికే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని మీనాక్షి నటరాజన్ ఆరోపించారు.



# హైదరాబాద్ జం బెంగళూరు : భాగ్యనగరం 'నెవెర్ బిఫోర్' రికార్డ్.. వైరల్ పోస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణ భారత దేశానికి రెండు కళ్లు లాంటి హైదరబాద్, బెంగళూరు నగరాలపై నెట్టింట ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఐటీ రంగానికి గుండెకాయ లాంటి రెండు నగరాల్లో ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారింది. అయితే బెంగళూరుతో పోల్చుకుంటే హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య చాలా తక్కువగా ఉంటుందని, హైదరాబాద్ మాదిరిగా బెంగళూరు ట్రాఫిక్ సిస్టం తీర్చిదిద్దాలంటే మరో దశాబ్దం పడుతుందని ఇటీవల ఓ టెకీ పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది. గూగుల్ మ్యాప్స్ స్క్రీన్‌షాట్ ను కూడా జత చేస్తూ హైదరాబాద్ ప్లానింగ్, బెంగళూరు ట్రాఫిక్ నరకానికి మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ ఆ టెకీ పెట్టిన పోస్టుపై హాట్ డిబేట్ జరుగుతోంది.హైదరాబాద్ నెట్‌వర్క్‌ను వాడుకుంటూ ఒక వ్యక్తి దాదాపు 82 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 1 గంట 12 నిమిషాల్లో దాటేశాడు. అంటే సగటున గంటకు 68 నుండి 70 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం సాగింది. ఇదే 82 కిలోమీటర్ల దూరాన్ని బెంగళూరులో దాటాలంటే కనీసం మూడు నుంచి నాలుగు గంటలు పడుతుందని అంటున్నారు. ఉదాహరణకు సిల్క్ బోర్డ్ జంక్షన్, వైట్‌ఫీల్డ్ లేదా ఔటర్ రింగ్ రోడ్డు ట్రాఫిక్‌ను దాటుకుంటూ వెళ్లడానికి కనీసం 3 నుండి 4 గంటలు కొన్నిసార్లు అంతకంటే ఎక్కువ సమయం పడుతుందని చెబుతున్నారు. అందుకే హైదరాబాద్ వేగాన్ని అందుకోవడానికి బెంగళూరుకు మరో దశాబ్దం పడుతుందంటూ సదరు టెకీ చేసిన ట్వీట్ బెంగళూరు వాసులకు మంట పుట్టిస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు.

**ఔటర్ హైదరాబాద్ కి ప్లస్**

హైదరాబాద్ నగర ప్రణాళికలో 158 కిలోమీటర్ల ఎనిమిది లేన్ల ఔటర్ రింగ్ రోడ్ ఒక గేమ్ ఛేంజర్ గా నిలిచిందని ప్రశంసిస్తున్నారు. నగరంలోపలకు రాకుండానే, సిటీ చుట్టుపక్కల ఉన్న శాటిలైట్ టౌన్‌షిప్‌లను, ఐటీ హబ్‌లను అనుసంధానించడంతో ఈ రోడ్డు అద్భుతంగా పనిచేస్తోందని కితాబునిస్తున్నారు. దీనికి తోడు గ్రిడ్ రోడ్ పాలసీ, వరుసగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు సిటీ లోపల కూడా ట్రాఫిక్ సిగ్నల్స్ రహిత ప్రయాణాన్ని అందిస్తున్నాయని విశ్లేషిస్తున్నారు.

**బెంగళూరు ఎందుకు వెనుకబడింది?**

ఇదే సమయంలో బెంగళూరు అభివృద్ధి అనేది ఒక పద్ధతి ప్రకారం జరగలేదని అంటున్నారు. ఐటీ కంపెనీలు రావడం, జనాభా విపరీతంగా పెరగడం ఒకేసారి జరగడం వల్ల ట్రాఫిక్ సమస్య పెరిగిపోయిందని అంటున్నారు. దీనికి తగ్గట్టుగానే బెంగళూరు పెరిఫెరల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ దశాబ్దాలుగా నత్తనడకన సాగుతోందని అంటున్నారు. సిల్క్ బోర్డ్ లేదా హెబ్బాల్ లాంటి కీలక జంక్షన్లలో బాటిల్‌నెక్స్ ఎక్కువగా ఉందని అంటున్నారు. మెట్రో పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, ఐటీ కారిడార్లను పూర్తిస్థాయిలో అనుసంధానించడానికి చాలా సమయం పట్టిందని చెబుతున్నారు.

**హైదరాబాద్ లోపల సంగతో..**

అయితే, హైదరాబాద్ ట్రాఫిక్ పై నెటిజన్లు మరో వాదనను కూడా తెరపైకి తెస్తున్నారు. టెకీ షేర్ చేసిన మ్యాప్ కేవలం సిటీ బయట ఉండే 'ఔటర్ రింగ్ రోడ్' మాత్రమేనని, హైదరాబాద్ సిటీ లోపల కథేంటి? అంటూ ప్రశ్నిస్తున్నారు. అమీర్‌పేట్, కూకట్‌పల్లి, సైబరాబాద్‌లోని అంతర్గత రోడ్లు, లేదా పాతబస్తీ పరిసరాల్లో పీక్ అవర్స్‌లో పరిస్థితి బెంగళూరుకు ఏమాత్రం తీసిపోదని అంటున్నారు. వర్షం పడితే ఐటీ కారిడార్‌లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడం చూస్తూనే ఉన్నామని కామెంట్ చేస్తున్నారు. కాగా, ఈ వైరల్ పోస్ట్ హైదరాబాద్‌కు ఒక ముందస్తు హెచ్చరికగా కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వేగంగా విస్తరించకపోతే, రాబోయే ఐదేళ్లలో హైదరాబాద్ కూడా మరో బెంగళూరులా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# రికార్డుల రామయ్య ఏ అయోధ్య : 15 కోట్ల మంది దర్శనం, రూ.500 కోట్ల విరాళాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరప్రదేశ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రం అయోధ్యకు భక్తులు పోటెత్తుతున్నారు. బాలరాముడి దర్శన భాగ్యం కోసం దేశవిదేశాల నుంచి భారీగా తరలివస్తున్నారు. అనేక వివాదాల తర్వాత 2024 జనవరి 22న ఘనంగా జరిగిన ప్రాణప్రతిష్ఠ మహోత్సవంతో అయోధ్య రాముడిని భారీ ఎత్తున భక్తులు దర్శించుకుంటున్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో ఏకంగా 15 కోట్లకు పైగా భక్తులు అయోధ్య రామయ్యను దర్శించుకున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ అధికారికంగా వెల్లడించింది.



**రూ.500 కోట్ల విరాళాలు**

భక్తుల రాకతో పాటు అయోధ్య బాలరాముడికి కానుకలు, విరాళాల రూపంలో భారీగా ఆదాయం వస్తోంది. ఇప్పటివరకు ఆలయానికి మొత్తం రూ.500 కోట్లకు పైగా విరాళాలు అందినట్లు ట్రస్ట్ ప్రకటించింది. భక్తులు తమ భక్తి శ్రద్ధలను చాటుకుంటూ భారీగా సమర్పించిన ఈ కానుకల వివరాలను ట్రస్ట్ విభజించి వెల్లడించింది. ఆన్‌లైన్ లోనూ ప్రత్యేక కౌంటర్ల ద్వారా రూ.350 కోట్లు, ఆలయ హుండీల ద్వారా మరో రూ.150 కోట్లు సమకూరినట్లు ట్రస్టు వివరించింది.

**పారదర్శకతే పరమావధి**

ఇంత భారీ మొత్తంలో వస్తున్న విరాళాల లెక్కింపు, అలాగే ఆలయ నిర్వహణ, అభివృద్ధి పనుల ఖర్చుల విషయంలో అత్యంత కచ్చితత్వాన్ని, పారదర్శకతను పాటిస్తున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ స్పష్టం చేసింది. ప్రతి పైసాకూ పక్కాగా లెక్కలు నిర్వహిస్తూ, అత్యాధునిక అకౌంటింగ్ వ్యవస్థను వాడుతున్నట్లు పేర్కొంది. భక్తుల సౌకర్యార్థం అయోధ్యలో వసతులు, ఉచిత వైద్య సేవలు, నిరంతర అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను ఈ నిధులతో మరింత విస్తృతం చేస్తున్నారు. రామజన్మభూమిని దర్శించుకునే ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా మరిన్ని మౌలిక వసతులను ట్రస్ట్ సమాంతరంగా అభివృద్ధి చేస్తోందని చెబుతున్నారు. ఇక సాధారణ భక్తులతోపాటు దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రిటీలు, క్రీడాకారులు కోట్లాది రూపాయలను ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చారు. సూరత్‌కు చెందిన ఒక వజ్రాల వ్యాపారి బాలరాముడి కోసం కోట్ల విలువైన కిరీటాన్ని బహూకరించడం జాతీయ స్థాయిలో అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. మరో వైపు అయోధ్యకు భక్తుల రాక వల్ల కేవలం ఆలయానికే కాకుండా స్థానికుల ఆర్థిక వ్యవస్థ రూపురేఖలు మారిపోయాయని విశ్లేషిస్తున్నారు. హోటళ్లు, రవాణా, పూజా సామగ్రి, హస్తకళల వ్యాపారాలు మునుపెన్నడూ లేని విధంగా పుంజుకున్నాయని చెబుతున్నారు.

# నెల్లూరు వైసీపీలో ఇద్దరు మాజీల సొంత డబ్బా రాజకీయం.. కేడర్ సతమతం

**హైదరాబాద్ పెన్ పవర్:** నెల్లూరు జిల్లాలో వైసీపీకి చెందిన ఇద్దరు మాజీ మంత్రుల మధ్య రాజకీయంపై పార్టీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ ఇద్దరి మధ్య ఆధిపత్య పోరుతో కేడర్ కు కొత్త తలనొప్పులు వస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. అధికారం లేని క్లిష్ట పరిస్థితుల్లో పార్టీని కాపాడుకోవాల్సింది పోయి, ఇద్దరు నేతలు 'సెల్ఫ్ గోల్' రాజకీయాలతో కేడర్‌ను గందరగోళంలో పడేస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. దాదాపు రెండేళ్లుగా ఇద్దరూ తమ మైలేజ్ పెంచుకోడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు తప్ప, పార్టీ కోసం గొప్పగా పనిచేయడం లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు వైసీపికి కంచుకోట వంటి జిల్లాలో నేతలు ఇదే విధంగా నడిస్తే భవిష్యత్తులోనూ ఇబ్బందులు తప్పవు అంటూ హెచ్చరిస్తున్నారు.

**ఆధిపత్యం కోసం క్రెడిట్ వార్**

నెల్లూరు జిల్లాలో ఇద్దరు మాజీ మంత్రుల మధ్య క్రెడిట్ వార్ ఉత్కంఠ రేపుతోంది. ఇటీవల డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందంటూ వైసీపీ అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసనలలో నేతలు ఉమ్మడిగా పాల్గొంటే, నెల్లూరు జిల్లాలో మాత్రం ఈ ఇద్దరు మాజీ మంత్రులు వేర్వేరుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక అంతటితో ఆగకుండా, జిల్లాలో నిరసన కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిందంటే దానికి కారణం నేనే అంటే నేనంటూ ఇద్దరు నేతలు ప్రచారం చేసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. అందరూ కలిసి ఉమ్మడిగా నిరసనను విజయవంతం చేశామని చెప్పుకోవాల్సింది పోయి, 'నా వల్లే పార్టీ నిలబడింది' అని సొంత డబ్బా కొట్టుకుంటూ తమ మధ్య విభేదాలను బయటపెడుతున్నారని అంటున్నారు.

గత సార్వత్రిక ఎన్నికల్లో ఇద్దరు నేతలూ ఓటమి చవిచూశారు. ఎన్నికల ముందే వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా అంతర్గత విభేదాలు ఉండేవని చెబుతున్నారు. అయితే తాజాగా ఈ ఇద్దరు నేతల్లో ఒకరు జిల్లా మొత్తం తన కనుసన్నల్లోనే నడుస్తోందని సంకేతాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తుండగా.. మరొకరు రెడ్డి సామాజిక వర్గం అంతా తన వెంటే ఉందనేలా బాహాటంగానే వ్యాఖ్యలు చేస్తున్నారని అంటున్నారు. వీరిలో ఒకరు కొంతకాలంగా సైలెంట్ కాగా, మరొకరు అప్పుడప్పుడు మీడియా ముందుకు వచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని చెబుతున్నారు. కానీ, పార్టీ ఇచ్చిన చిన్నపాటి నిరసన కార్యక్రమానికే ఒకరిపై ఒకరు పైచేయి సాధించాలనే తాపత్రయం ప్రదర్శించడం చూస్తుంటే వీరి ప్రాధాన్యతలు వేరుగా ఉన్నట్లు అర్థమవుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**కేడర్ లో అసహనం**

రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు రకరకాల ఇబ్బందులు, రాజకీయ ఒత్తిళ్లతో సతమతమవుతున్న తరుణంలో నెల్లూరు జిల్లాలోని సీనియర్ నేతలు మాత్రం ఒకరిని ఒకరు తక్కువ చేసి చూపించుకునేందుకే

ప్రాధాన్యత ఇస్తున్నారని అంటున్నారు. తాజా క్రెడిట్ వార్ పరిణామాలు క్షేత్రస్థాయిలో ఉన్న పార్టీ కార్యకర్తల్లో తీవ్ర విభేదాలకు, వివాదాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య ఉన్న ఆధిపత్య పోరు చూసి, ఏ వర్గం వైపు ఉండాలో తెలియక కేడర్ తలలు పట్టుకుంటోందని అంటున్నారు.

**సంయమనం పాటించకపోతే అంతే సంగతులు**

మాజీ మంత్రులుగా, సామాజిక వర్గాల్లో బలమైన నాయకులుగా చెలామణి అవుతున్న ఈ ఇద్దరు నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో సంయమనంతో వ్యవహరించాల్సి ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడిగా పార్టీని బలోపేతం చేయాల్సింది పోయి, ఇలాంటి చిన్న చిన్న నిరసన కార్యక్రమాల్లో కూడా ఆధిపత్య రాజకీయాలు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందని హెచ్చరిస్తున్నారు. నెల్లూరు కోటలో మళ్లీ పూర్వ వైభవం రావాలంటే ఈ మాజీలు తమ స్వప్రయోజనాలు, ఆధిపత్య పోరు పక్కన పెట్టి కలిసి పనిచేయాలని సూచిస్తున్నారు.

# లోకేష్ అసలు మనిషేనా?" - మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు, స్టీల్ ప్లాంట్ బాధితులకు ఓదార్పు

**హైదరాబాద్ పెన్ పవర్:** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికుల పరిస్థితిపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సెవెన్‌హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బుధవారం ఆయన పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అమానవీయ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానంగా మంత్రి లోకేశ్ పై ఘాటు విమర్శలతో విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అదనంగా రూ.కోటి పరిహారం ఇస్తామని ప్రకటించారు.



**ఇంత అమానవీయమా?**

స్టీల్ ప్లాంట్ ప్రమాదం అత్యంత బాధాకరమని మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రమాదంలో 9 మంది చనిపోవడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడ్డ ఐదుగురిలో ఒకరు 95 శాతం కాలిన గాయాలతో అత్యంత విషమ పరిస్థితి ఎదుర్కొంటున్నట్లు జగన్ రెడ్డి చెప్పారు. 'ఈ ప్రమాదానికి ఉద్యోగులు ఎంతమాత్రం కారణం కాదు. లిక్విడ్ మెటల్ బ్లాస్ట్ అవ్వడం వల్లే ప్రమాదం జరిగింది. ఇలాంటి విపత్కర సమయంలో బాధితుల పట్ల మానవత్వం చూపించాల్సింది పోయి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉంది' అని మాజీ సీఎం విమర్శించారు.

**నారా లోకేష్‌పై ఘాటు వ్యాఖ్యలు**

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'నిన్న లోకేష్ మాట్లాడిన మాటలు చూస్తే ఆశ్చర్యం వేసింది. లోకేష్ లాంటి మనుషులు కూడా సమాజంలో ఉంటారా? అనిపించింది. ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎలాంటి పరిహారం అందిస్తారో చెప్పకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఒకవేళ ఈ ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయకుంటే.. రేపు మేం అధికారంలోకి వచ్చాక పూర్తి స్థాయిలో ఆదుకుంటాం' అని భరోసా ఇచ్చారు. బాధితులకు రూ.1.72 కోట్లు పరిహారంగా చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోందని, అది కార్మికులకు నిబంధనల ప్రకారం అందే మొత్తమేనని జగన్ రెడ్డి తెలిపారు. ఇందులో మీరు ఇచ్చేది కొత్తగా ఏముంది బోడి అంటూ ధ్వజమెత్తారు. చట్టబద్ధంగా వచ్చే డబ్బుతోపాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా రూ.కోటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మేరకు రూ.కోటి చొప్పున చెల్లిస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

తమ ప్రభుత్వ హయాంలో కార్మికులకు ఎలా అండగా ఉన్నామో, ప్రస్తుత కూటమి హయాంలో వారి పరిస్థితి ఎంత దారుణంగా మారిందో ప్రజలు గమనించాలని జగన్ కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి స్టీల్‌ప్లాంట్‌లో 28 వేల మంది ఉద్యోగులు ఉంటే, ఈ కూటమి వచ్చిన రెండేళ్లలోనే 10,500 మంది రెగ్యులర్ ఉద్యోగులను, 6,500 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారని మండిపడ్డారు. వీఆర్ఎస్ పేరుతో మరో 1,800 మందిపై ఒత్తిడి తెచ్చి, మొత్తంగా ఉద్యోగుల సంఖ్యను 16 వేలకు కుదించారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా గత నాలుగు నెలలుగా ఉద్యోగులకు జీతాలు బకాయి పెట్టారని, జీతాలకు ప్రొడక్షన్‌తో లింకు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.

తమ హయాంలో ఉద్యోగుల క్వార్టర్స్‌లో యూనిట్ విద్యుత్‌కు కేవలం 50 పైసలే చార్జ్ చేసేవాళ్లమని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని ఏకంగా రూ.8.50 పైసలకు పెంచి కార్మికులు క్వార్టర్లను వదిలిపోయేలా చేశారని మండిపడ్డారు. బోనస్, మెడికల్ సదుపాయాలను పూర్తిగా నిలిపివేశారని విమర్శించారు. కూటమి పెద్దలు చెబుతున్న ప్యాకేజీలు ప్లాంట్ మెయింటెనెన్స్ కోసం కాదు, కార్మికులను బలవంతంగా బయటకు పంపడానికేనని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను తొలి నుంచి అడ్డుకుంది వైఎస్సార్‌సీపీనేనని జగన్ గుర్తు చేశారు. ప్రైవేటీకరణ వద్దంటూ 2021 ఫిబ్రవరి 6, మార్చి 9వ తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తానే లేఖలు రాశానని, అసెంబ్లీలో కూడా ఏకగ్రీవ తీర్మానం చేశామని నాటి లేఖలను చదివి వినిపించారు.

14 నెలల క్రితం స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో పెంటయ్య అనే కార్మికుడు మరణిస్తే, నెల రోజుల్లోనే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని కూటమి నాయకులు మాట ఇచ్చి తప్పారని విమర్శించారు. నేటికీ వారికి పరిహారం కానీ, ఉద్యోగం కానీ ఇవ్వలేదని.. అధికారులను అడిగితే 'ఫైల్ పోయింది' అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానాలు ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇంత దారుణంగా తప్పుడు రాజకీయాలు చేస్తోందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డేటా రివల్యూషన్... ఒకప్పుడు రూ. 269, ఇప్పుడు కేవలం రూ.9..కేంద్రం క్లారిటీ




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ఇంటర్నెట్ వాడకం ఎంతలా పెరిగిపోయిందో మనందరికీ తెలిసిందే. అయితే, ఒకప్పుడు ఫోన్‌లో 1 జీబీ డేటా వాడాలంటేనే సామాన్యులు భయపడేవారు. కానీ, ఇప్పుడు సీన్ పూర్తిగా మారిపోయింది. ప్రధాని మోదీ పాలనలో దేశంలో సరికొత్త డిజిటల్ విప్లవం వచ్చిందని కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. గతంలో వందల రూపాయలు పలికిన డేటా ధరలు, ఇప్పుడు ఊహించని విధంగా అందరికీ అందుబాటులోకి వచ్చాయని కేంద్రం కొన్ని ఆసక్తికరమైన లెక్కలను బయటపెట్టింది. ఆ వివరాలు చూద్దాం..

**ఆకాశం నుంచి పాతాళానికి డేటా ధరలు:**

ఒకప్పుడు మొబైల్ రీఛార్జ్ చేయాలంటేనే జేబులు ఖాళీ అయ్యే పరిస్థితి ఉండేది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం.. 2014 సంవత్సరంలో దేశంలో కేవలం 1 జీబీ డేటా ధర అక్షరాలా రూ. 269 గా ఉండేది. కానీ, గత 4,399 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, టెలికాం రంగంలో వచ్చిన మార్పుల కారణంగా ఆ ధర అనూహ్యంగా తగ్గిపోయింది. ఇక ఇప్పుడు అదే 1 జీబీ డేటా కేవలం రూ. 9.2 లకే లభిస్తోందని కేంద్రం వెల్లడించింది.

**సామాన్యుడికి డిజిటల్ విప్లవం సొంతం:**


కేంద్ర ప్రభుత్వం నిరంతరం చేసిన కృషితో ఇంటర్నెట్ అనేది కేవలం ధనవంతులకే పరిమితం కాకుండా.. గ్రామీణ ప్రాంతాల్లోని కోట్లాది మంది సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చింది. చౌకైన ధరకే కాకుండా, ఎంతో నాణ్యమైన, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు దేశవ్యాప్తంగా అందుతుండటం విశేషం. ఇక దీనివల్ల ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ రావడమే కాకుండా, డిజిటల్ పేమెంట్స్ కూడా విపరీతంగా పెరిగిపోయాయి.

**మారిన రోజువారీ జీవితం:**

డేటా ధరలు ఇంతలా తగ్గడం వల్లే ఈరోజు మనం ఇంట్లో కూర్చుని బ్యాంకింగ్ పనులు చేసుకోవడం, ఆన్‌లైన్ చదువులు, వినోదం వంటివన్నీ చాలా ఈజీగా యాక్సెస్ చేయగలుగుతున్నాం. ఒకప్పుడు డేటా అయిపోతుందేమోనని పొదుపుగా వాడుకున్న వాళ్లే.. ఇప్పుడు రోజుకు 1.5 జీబీ నుండి 2 జీబీ డేటాను చాలా క్యాజువల్‌గా వాడేస్తున్నారు.

ఒక దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి డిజిటల్ కనెక్టివిటీ ఎంత ముఖ్యమో భారతదేశాన్ని చూస్తే అర్థమవుతుంది. ఒకప్పుడు రూ. 269 ఉన్న డేటాను కేవలం రూ. 9 లకే అందిస్తూ.. ప్రపంచంలోనే అత్యంత చౌకగా ఇంటర్నెట్ అందిస్తున్న దేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. ఈ డిజిటల్ విప్లవం ముందు దేశాన్ని మరిన్ని సరికొత్త రికార్డుల వైపు నడిపిస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# మాజీ తాలిబన్ కమాండర్‌కు 42 ఏళ్ల జైలు శిక్ష.. అమెరికా కోర్టు సంచలన తీర్పు



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్, మాజీ తాలిబన్ కమాండర్ హాజీ నజీబుల్లా (50)కు అమెరికా కోర్టు షాక్ ఇచ్చింది. అమెరికా సైనికుల మరణాలకు కారణమవడమే కాకుండా, జర్నలిస్ట్ కిడ్నాప్ చేసిన కేసులో అతనికి ఏకంగా 42 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యూయార్క్ లోని మన్‌హట్టన్ ఫెడరల్ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. నిందితుడికి నజీబుల్లా నైమ్, అబూ తయ్యబ్ అనే ఇతర పేర్లు కూడా ఉన్నాయి. 2007 నుంచి 2009 మధ్య కాలంలో అఫ్ఘనిస్తాన్‌లోని వదరక్ ప్రావిన్స్‌కు ఇతను తాలిబన్ కమాండర్‌గా వ్యవహరించాడని చెబుతున్నారు.

**అమెరికా సైనికులపై దాడులు**

తాలిబాన్ మాజీ కమాండర్ హాజీ నజీబుల్లా నాయకత్వంలో తాలిబన్ ఉగ్రవాదులు అమెరికా, నాటో సైనిక బలగాలపై ఆటోమేటిక్ వెపన్స్, రాకెట్ లాంచర్లతో విరుచుకుపడినట్లు ఆరోపిస్తున్నారు. 2008 జూన్ నెలలో జరిగిన దాడిలో ముగ్గురు అమెరికా సైనికులతోపాటు అఫ్ఘాన్ అనువాదకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడులకు తానే బాధ్యుడినని నజీబుల్లా అప్పట్లో గర్వంగా చెప్పుకున్నారు. 2008 నవంబర్‌లో అఫ్ఘానిస్తాన్ వచ్చిన ప్రఖ్యాత అమెరికన్ జర్నలిస్ట్ డేవిడ్ రోడ్ తో పాటు ఇద్దరు అఫ్ఘాన్ పౌరులను తుపాకీ చూపించి నజీబుల్లా గ్యాంగ్ కిడ్నాప్ చేసింది. దాదాపు ఏడు నెలల పాటు పాకిస్తాన్ సరిహద్దుల్లోని తాలిబన్ స్థావరంలో వీరందరినీ బంధించి, తలలకు తుపాకులు గురిపెట్టి వీడియోలు తీశారు. కోట్లాది రూపాయల విరాళాలు, తాలిబన్ ఖైదీల విడుదల కోసం అమెరికా ప్రభుత్వాన్ని బెదిరించారు. అయితే, ఆ తర్వాత డేవిడ్ రోడ్ ఆ నరకం నుంచి అత్యంత సాహసోపేతంగా తప్పించుకున్నారు.

**కోర్టు రూమ్‌లో ఊహించని సీన్**

ఈ కేసు విచారణ ముగిసి, తీర్పు చెప్పే సమయంలో మన్‌హట్టన్ కోర్టు హాల్‌లో ఒక సినిమా రేంజ్ డ్రామా నడిచింది. నల్లటి స్కల్ క్యాప్ ధరించి నిలబడిన ఉగ్రవాది హాజీ నజీబుల్లాకు కేవలం కొన్ని అడుగుల దూరంలో ఒకప్పుడు అతని చేతిలో బందీగా నరకం చూసిన జర్నలిస్ట్ డేవిడ్ రోడ్ వచ్చి నిలబడ్డారు. నజీబుల్లా కళ్లల్లోకి నేరుగా చూస్తూ డేవిడ్ రోడ్ కోర్టులో గద్గద స్వరంతో మాట్లాడారు. 'కిడ్నాప్ అనేది అత్యంత క్రూరమైన, పిరికిపంద చర్య. ఇంటర్వ్యూ ఇస్తానని అబద్ధాలు చెప్పి నన్ను పిలిపించి మోసపూరితంగా అంబుష్ చేశారు. ఈ రోజు కోర్టులో నిలబడి కూడా నువ్వు చేసిన తప్పుకు బాధ్యత తీసుకోకుండా ఇతరులపై నెట్టేయాలని చూడటం సిగ్గుచేటు' అని రోడ్ నిలదీశారు. అలాగే, ఆ నాడు ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు అమెరికా సైనికుల పేర్లను కోర్టులో చదువుతూ ఆయన ఎమోషనల్ అయ్యారు. దీనిపై నజీబుల్లా స్పందిస్తూ.. డేవిడ్‌కు క్షమాపణలు చెప్పాడు. తన దేశాన్ని రక్షించుకోవడానికే యుద్ధం చేయాల్సి వచ్చిందని డిఫెన్స్ లాయర్ వాదించినప్పటికీ జడ్జి కాథరిన్ పోల్క్ ఫైల్లా ఆ వాదనలను తోసిపుచ్చారు. అమెరికా చట్టాల ప్రకారం నజీబుల్లాకు జీవిత ఖైదు పడాల్సి ఉంది. కానీ, 2025 ఏప్రిల్‌లోనే అతను కోర్టులో తన నేరాలను అంగీకరించడం, పైగా గత ఆరేళ్లుగా కఠినమైన జైలు పరిస్థితులను ఎదుర్కొని ఉండటాన్ని పరిగణనలోకి తీసుకుని జడ్జి శిక్షను 42 ఏళ్లకు తగ్గించారు. 'అమెరికన్లకు హాని తలపెట్టినా, ఉగ్రవాద చర్యలకు పాల్పడినా.. ఎంత కాలం పట్టినా సరే వేటాడి పట్టుకుంటాం, న్యాయం ముందు నిలబెడతాం' అని అమెరికా యాక్టింగ్ అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచే ఈ తీర్పు అనంతరం హెచ్చరించారు. దాదాపు 18 ఏళ్ల క్రితం జరిగిన క్రూరమైన నేరానికి, అమెరికా ఏరికోరి పట్టుకుని మరీ 42 ఏళ్ల జైలు శిక్ష విధించడంతో అమెరికా పగ పడితే అంత తేలిగ్గా వదలదు అనే చర్చ ప్రపంచవ్యాప్తంగా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.

# వామ్మో.. స్కూల్ ట్రిప్‌కు రెండున్నర లక్షలా? ఇది చదువా లేక లగ్జరీ బిజినెసా అంటున్న పేరెంట్స్!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజుల్లో చదువుతో పాటు ఎక్స్‌పోజర్ కూడా చాలా అవసరమని ప్రైవేట్ స్కూళ్లు చెప్తుంటాయి. ఆ ఎక్స్‌పోజర్ కోసం అయ్యే ఖర్చు వింటేనే సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల గుండె ఆగిపోతోంది. అల్కా గుర్హా అనే మహిళ పెట్టిన ఎక్స్ పోస్ట్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. తన స్నేహితురాలి కొడుకు 8వ తరగతి చదువుతున్నాడని, స్కూల్ వాళ్లు వేసిన జపాన్ ట్రిప్ కోసం ఏకంగా రూ.2లక్షల 50వేలు చెల్లించాల్సి వచ్చిందని ఆమె ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతేకాదు అక్కడ షాపింగ్ ఖర్చుల కోసం అదనంగా మరో రూ.50వేలు ఇచ్చినట్లు చెప్పటంతో సోషల్ మీడియా యూజర్లు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ జపాన్ ట్రిప్ స్టోరీ అంతటితో ముగిసిపోలేదు. అదే పిల్లోడు కొన్ని నెలల క్రితమే గోవా స్కూల్ ట్రిప్ కోసం రూ.90వేలు ఖర్చు చేశాడట. కేవలం కొద్దిరోజుల విహారయాత్రలకే ఈ స్థాయిలో లక్షల రూపాయలు గుంజేస్తుండటంతో.. అసలు ఇది చదువా లేక లగ్జరీ బిజినెసా అంటూ నెటిజన్లు ప్రైవేటు స్కూళ్లపై ఫైర్ అవుతున్నారు. ఈ జపాన్ ట్రిప్ ఖరీదు ఎంతలా ఉందంటే.. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ పాఠశాలల నెట్‌వర్క్ అయిన కేంద్రీయ విద్యాలయ ఫీజులతో పోలిస్తే ఇది ఒక భారీ రికార్డుగా నిలుస్తుంది. కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుండి 8వ తరగతి వరకు ట్యూషన్ ఫీజు ఉండదు. కేవలం కంప్యూటర్ ఫండ్, వికాస్ నిధి లాంటివి కలిపి ఏడాదికి రూ.8వేల నుంచి రూ.10వేలు మాత్రమే అవుతుంది. అంటే ఒక పిల్లోడి జపాన్ ట్రిప్ ఖర్చుతో ఒక కేవీ స్టూడెంట్ ఏకంగా 25 నుండి 30 సంవత్సరాల పాటు చదువుకోవచ్చన్నమాట.

ప్రస్తుతం ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లు సింగపూర్, యూరప్, అమెరికా, జపాన్ వంటి దేశాలను తమ యాన్యువల్ క్యాలెండర్‌లో చేర్చేస్తున్నాయి. విదేశీ సంస్కృతిని తెలుసుకోవడం, అంతర్జాతీయంగా కమ్యూనికేషన్ పెంచుకోవడం వంటివి పిల్లల ఆత్మవిశ్వాసానికి మంచివే అయినప్పటికీ.. వాటికి అయ్యే ఫ్లైట్ టికెట్లు, ఇన్సూరెన్స్, హోటల్ స్టే పేరుతో పేరెంట్స్ జేబులకు చిల్లులు పడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకటి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలకైతే.. ఈ ట్రిప్ ఖర్చులు వారి స్కూల్ ఫీజులను కూడా దాటేస్తున్నాయట. ఈ ట్రెండ్ వల్ల స్కూళ్లలో పిల్లల మధ్య ఒకరకమైన అసమానతలు, ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ పెరుగుతున్నాయని పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు. డబ్బున్న వాళ్ల పిల్లలు విదేశీ ట్రిప్‌లకు వెళ్తుంటే.. అంత ఫీజు భరించలేని పేరెంట్స్ పిల్లలు స్కూల్లో ఒంటరిగా ఫీలవ్వాల్సి వస్తోందట. చదువు అనేది అందరికీ సమానమైన అవకాశాలను ఇవ్వాలి కానీ.. ఇలాంటి ఖరీదైన ట్రిప్‌ల వల్ల తరగతి గదిలోనే పేద, ధనిక అనే తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. విద్యాసంస్థలు నేర్పే పాఠాలు జ్ఞానాన్ని పంచేలా ఉండాలే తప్ప ఇలాంటి విలాసవంతమైన టూర్లతో తల్లిదండ్రులను మానసిక, ఆర్థిక ఒత్తిడికి గురిచేయకూడదని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్‌పై వెనక్కి తగ్గిన ఎయిర్‌టెల్.. ఇకపై 'Fast Lane'గా సర్వీస్ రీబ్రాండింగ్

గత నెలలో ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన 'ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్' ప్లాన్ దేశవ్యాప్తంగా పెద్ద నెట్ న్యూట్రాలిటీ వివాదానికి తెరలేపిన సంగతి తెలిసిందే. దీనిని అస్త్రంగా మార్చుకుని ప్రత్యర్థి వోడఫోన్ ఐడియా చేసిన యాడ్ క్యాంపెయిన్ దెబ్బకి టెలికాం దిగ్గజం రూట్ మార్చేసింది. ఎక్కువ డబ్బులు కట్టే పోస్ట్‌పెయిడ్ యూజర్లకు 5+ నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ ద్వారా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ఎక్కువ ఇంటర్నెట్ స్పీడ్ అందిస్తామని ఎయిర్‌టెల్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో ఎయిర్‌టెల్ సైలెంట్‌గా ఆ ప్లాన్ పేరును 'ఫాస్ట్ లైన్'గా మార్చి రీబ్రాండింగ్ చేస్తోంది.
ప్రస్తుతం ఎయిర్‌టెల్ తన వెబ్‌సైట్, మొబైల్ యాప్ నుంచి 'ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్' అనే పదాన్ని పూర్తిగా తొలగించి.. దాని స్థానంలో 'ఫాస్ట్ లైన్' బ్రాండింగ్‌ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్ వాడుతున్న యూజర్ల మొబైల్ స్క్రీన్‌లపై కూడా సర్వీస్ ఇండికేటర్ ఇప్పుడు ఫాస్ట్ లైన్ అనే చూపిస్తోంది. విమర్శలకు భయపడి ఈ ప్లాన్‌ను వెనక్కి తీసుకున్నారనే వార్తలను ఎయిర్‌టెల్ తీవ్రంగా ఖండించింది.

**కంపెనీ వివరణ ఏంటంటే..?**

ప్లాన్‌ను వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని.. కొత్త 5+ స్లైసింగ్ ప్లాన్‌కు కస్టమర్ల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోందని ఎయిర్ టెల్ చెబుతోంది. కేవలం లాంచ్ క్యాంపెయిన్ ముగియడంతోనే తాము అందించే సర్వీస్ సారాంశాన్ని తెలియజేసేలా 'ఫాస్ట్ లైన్' అనే పేరును పెట్టామని ఎయిర్‌టెల్ ప్రతినిధి స్పష్టం చేశారు. 5+ సపోర్ట్ చేసే డివైజ్ ఉండి.. పోస్ట్‌పెయిడ్ ప్లాన్ ఎంచుకున్న ప్రతి ఒక్కరికీ అపరిమిత డేటా, మెరుగైన స్పీడ్, అద్భుతమైన సేవలు అందుతాయని కంపెనీ చెబుతోంది.
అయితే పోస్ట్‌పెయిడ్ యూజర్లకు ఎక్కువ స్పీడ్ ఇవ్వడం వల్ల తక్కువ డబ్బులు కట్టే ప్రీపెయిడ్ యూజర్ల నెట్‌వర్క్ స్పీడ్ తగ్గిపోతుందనే ఆందోళనలపై కూడా ఎయిర్‌టెల్ క్లారిటీ ఇచ్చింది. ఈ టెక్నాలజీ వల్ల ప్రీపెయిడ్ కస్టమర్ల ఇంటర్నెట్ ఎక్స్‌పీరియన్స్‌పై ఎలాంటి ప్రభావం పడలేదని, దీనికి సంబంధించిన పూర్తి డేటాను టెలికాం రెగ్యులేటరీ ౧=ూ×కి సమర్పించినట్లు తెలిపింది. అమెరికా, బ్రిటన్, సౌత్ కొరియా, సింగపూర్ వంటి దేశాల్లో కూడా ఇదే గ్లోబల్ ప్రాక్టీస్ నడుస్తోందని గుర్తు చేసింది కంపెనీ.

**నెట్ న్యూట్రాలిటీ రచ్చ..**

మే 19న ఎయిర్‌టెల్ ఈ ప్లాన్ తెచ్చినప్పటి నుంచి వివాదం నడుస్తూనే ఉంది. ఒకే నెట్‌వర్క్‌లో డబ్బులు ఎక్కువ ఇచ్చే వారికి 'ప్రీమియం ఫాస్ట్ లేన్స్' కేటాయించడం వల్ల ఇంటర్నెట్ సమానత్వ సూత్రాలు దెబ్బతింటాయని విమర్శకులు వాదిస్తున్నారు. దీనిపై ట్రాయ్ ఇంకా నిఘా ఉంచింది.
మరోవైపు తోటి టెలికాం ఆపరేటర్ వోడాఫోన్ ఐడియా ఈ ప్లాన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. యూజర్ ప్రొఫైల్‌ను బట్టి వేర్వేరు స్పీడులు ఇవ్వడం డిజిటల్ ఈక్విటీకి విరుద్ధమని పేర్కొంది. రిలయన్స్ జియో మాత్రం కాస్త డిఫరెంట్‌గా స్పందిస్తూ.. ప్రస్తుత రూల్స్ ప్రకారం నెట్‌వర్క్ స్లైసింగ్ సేవలు అందించవచ్చని, కానీ ఆ ధరల వ్యత్యాసం పారదర్శకంగా, సాంకేతికంగా సమర్థనీయంగా ఉండాలని టెలికాం శాఖకు లేఖ రాసింది. మొత్తానికి ఎయిర్‌టెల్ పేరు మార్చినా.. ఈ 5+ నెట్‌వర్క్ వార్ మాత్రం మరింత హీట్ ఎక్కించేలా ఉంది.

## AI గ్లాసెస్ తో మాస్ కాపీయింగ్.. అడ్వాన్స్డ్ టెక్నాలజీ దుర్వినియోగంపై పెద్ద చర్చ




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ఇప్పుడు ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్న అడ్వాన్స్డ్ టెకాలజీ. ూ× లేని రంగమంటూ లేదు.. అన్ని రంగాల్లో ూ× దూసుకుపోతోంది.. ఓ వైపు అడ్వాన్స్డ్ టెక్నాలజీతో ముందుకు వెళ్తున్నాం అని సంతోషించే లోపే దాంతో అనేక అనర్థాలు కూడా ఉన్నాయని తెలిసి కొంత నిరాశకు లోనవుతున్న సమయం ఇది. ూ× టెక్నాలజీతో ఉత్పాదక పెరుగుతుండగా.. మరోవైపు ఉద్యోగాలు పోవడం, ఏఐతో మోసాలు, నష్టాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. అందుకు దక్షిణ కొరియాలో జరిగిన ఈ ఘటన ఓ ఉదాహరణగా చెప్పొచ్చు. ఇదొక్కటే కాదు ఇటీవల కాలంలో జరిగిన చాలా సంఘటనలు అడ్వాన్స్డ్ టెక్నాలజీ దుర్వినియోగంపై పెద్ద చర్చ కు దారి తీసింది.
ూ× టెక్నాలజీ విద్యావ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తుందో దక్షిణ కొరియాలో జరిగిన ఈ ఘటన ఓ ఉదాహరణ.. అక్కడ ఇటీవల నిర్వహించిన ఓ కాంపిటిటీవ్ ఎగ్జామ్ లో అభ్యర్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడుతూ అడ్డంగా దొరికారు. వారి రిజల్ట్ ను రద్దు చేశారు అధికారులు.అంతేకాదు ఆ విద్యార్థులపై నాలుగేళ్లు ఏం ఎగ్జామ్ రాయకుండా నిషేధం విధించారు. మాస్ కాపీయింగ్ సాధారణ విషయమే అయినా.. దానికివారు ఉపయోగించిన టెక్నాలజీ ఇక్కడ ఆందోళన చెందే విషయం. ూ× గ్లాసెస్ ఉపయోగించి మాస్ కాపీయింగ్ చేశారు ఆ విద్యార్థులు. ఈ ఘటనలో ూ× దుర్వినియోగంపై పెద్ద చర్చకు దారితీసిందిదక్షిణ కొరియా విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు వినియోగించిన ూ× గ్లాసెస్ అడ్వాన్స్డ్ టెక్నాలజీతో తయారు చేశారు. ఈ గ్లాసెస్ లో ఉండే కెమెరాలు , మైక్రోఫోన్లు ఫొటోలు తీసి వాటిని విశ్లేషించి మైక్రోఫోన్ స్పీకర్ల ద్వారా సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా విద్యార్థులకు సాయపడ్డాయని అధికారులు గుర్తించారు. ఈ ూ× గ్లాసెస్ .. సేమ్ టు సేమ్ సాధారణ కళ్లద్దాల మాదిరిగానే ఉంటాయి. వాటిని కంటితో గుర్తించడం చాలా కష్టమని అధికారులు చెబుతున్నారు. ఏఐ గ్లాసెస్‌ను గుర్తించేందుకు ప్రొక్టర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ ఎంత ఉపయోగకరమైనదో సరైన రీతిలో వాడకపోతే అంత ప్రమాదకరమని దక్షిణ కొరియా ఘటన మరోసారి స్పష్టం చేసింది. తరుచుగా వినిపిస్తున్న ఇలాంటి ఘటనలతో ూ× వినియోగానికి కఠిన రూల్స్ అవసరమనే చర్చకు దారి తీసింది.

## లాభాలతో ప్రారంభమై భారీ నష్టాల్లో క్లోజ్ అయిన స్టాక్ మార్కెట్స్.. ఏం జరిగిందంటే..?

దేశీయ స్టాక్ మార్కెట్లు ఉదయం లాభాలతో ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ఇంట్రాడేలో ఒకానొక దశలో సెన్సెక్స్ సూచీ 600 పాయింట్లు పెరిగినప్పటికీ.. మార్కెట్ల క్లోజింగ్ నాటికి ఆ భారీ లాభాలు ఆవిరైపోయాయి. ఇదే క్రమంలో ఉదయం నుంచి అమ్మకాల ఒత్తిడిలో ఉన్న నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ చివరికి ఊహించని పతనాన్ని మూటకట్టుకుంది. ప్రధానంగా గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సంకేతాలు దేశీయ మారట?కెట్ సెంటిమెంట్లను దెబ్బతీశాయని నిపుణులు చెబుతున్నారు. అసలు మార్కెట్లలో ఏఏ కారణాలు లాభాలను ఆవిరి చేశాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**1. వీక్ గ్లోబల్ క్యూస్:**

మన మార్కెట్లు పడిపోవడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన నెగెటివ్ సిగ్నల్స్. ఆసియా మార్కెట్లయిన జపాన్ నిక్కీ, సౌత్ కొరియా కోస్పి, చైనా షాంఘై, హాంగ్‌కాంగ్ హాంగ్ సెంగ్ అన్నీ నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. అటు అమెరికా మార్కెట్లు కూడా నష్టాలతో ముగియడం, వాల్ స్ట్రీట్ ఫ్యూచర్స్ బలహీనంగా ఉండటం మన మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

**2. ఎఫ్ఐఐల కంటిన్యూస్ సెల్లింగ్:**

విదేశీ ఇన్స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా వెనక్కి తీసుకుంటున్నారు. కేవలం ఒక్క రోజులోనే ఎఫ్ఐఐలు ఏకంగా రూ.4వేల 566 కోట్ల విలువైన షేర్లను అమ్మేసి మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి పెంచారు.

**3. ప్రాఫిట్ బుకింగ్:**

గత కొన్ని రోజులుగా మార్కెట్లు సరికొత్త రికార్డుల వైపు దూసుకెళ్లడంతో.. లభించిన కాస్త లాభాన్ని అయినా జేబులో వేసుకుందామని ఇన్వెస్టర్లు భావించారు. మార్కెట్ గరిష్ట స్థాయిల వద్ద ఉన్నప్పుడు ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున 'ప్రాఫిట్ బుకింగ్'కు పాల్పడటంతో మార్కెట్ తన లాభాలను కోల్పోవాల్సి వచ్చింది.

**4. జియోపొలిటికల్ టెన్షన్స్:**

అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ మొదలైన ఘర్షణలు ప్రపంచ మార్కెట్లను వణికించాయి. హార్ముజ్ జలసంధిలో ఇరాన్ తమ యూఎస్ అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసిందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం, దానికి ప్రతీకారంగా అమెరికా దాడులు ప్రారంభించడంతో గ్లోబల్ సెంటిమెంట్ పూర్తిగా దెబ్బతింది.

**5. క్రూడ్ ఆయిల్ షాక్:**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. అంతకుముందు 7 వారాల కనిష్టానికి పడిపోయిన బ్రెంట్ క్రూడ్ ధర తాజాగా 0.5% పెరిగి బ్యారెల్‌కు 92 డాలర్లకు చేరుకుంది. చమురు ధరల పెరుగుదల భారతదేశం లాంటి దిగుమతి ఆధారిత దేశాల మార్కెట్లపై ఎప్పుడూ నెగెటివ్ ప్రభావం చూపుతుంది. ప్రస్తుతానికి గ్లోబల్ కారణాల కారణంగా మార్కెట్ సెంటిమెంట్ ప్రస్తుతం చాలా బలహీనంగా ఉందని రెలిగేర్ బ్రోకింగ్ నిపుణుడు అజిత్ మిశ్రా చెప్పారు.

## జు85 అని కొత్త పెట్రోల్ వచ్చింది.. దీంతో నడిచే కార్లు, బైక్స్ ఏంటో తెలుసా..?




దేశంలో ఇంధన విప్లవం కొత్త పుంతలు తొక్కుతోంది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పెట్రోల్ బిల్లుల భారాన్ని దించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్ భారీగా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగానే కొద్ది రోజుల కిందట 'జు85' అంటే 85% ఇథనాల్ ం 15% పెట్రోల్ ఉన్న ఇంధనాన్ని తీసుకొచ్చింది. ప్రస్తుతానికి మన మార్కెట్లో ఈ సరికొత్త జు85 ఫ్యూయల్‌ను సపోర్ట్ చేసే ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలు కేవలం మూడంటే మూడే అందుబాటులో ఉన్నాయి. అవేంటో క్లారిటీగా చూసేద్దాం..

**1. మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ ఫ్లెక్స్ ఫ్యూయల్:**

భారతదేశపు మొట్టమొదటి మాస్-మార్కెట్ ఫ్లెక్స్-ఫ్యూయల్ ప్యాసింజర్ కారుగా మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ కారును జు20 నుంచి ఏకంగా జు100 అంటే100% ఇథనాల్ పైన నడిచేలా ఇంజనీర్లు డిజైన్ చేశారు. అయితే ప్రస్తుత భారతీయ నిబంధనల ప్రకారం ఇది జు85 ఫ్యూయల్‌తో హోమోలోగేట్ చేయబడింది. మారుతున్న ఇథనాల్ శాతానికి అనుగుణంగా ఇంజన్ ట్యూన్ అవ్వడానికి ఇందులో అడ్వాన్స్‌డ్ ఈసీయూ కాలిబ్రేషన్‌ను ఉపయోగించారు. ఎలక్ట్రిక్, హైబ్రిడ్, సీఎన్‌జీలతో పాటు ఇథనాల్ టెక్నాలజీని కూడా సామాన్యుడికి అందుబాటులోకి తేవాలనే ప్లాన్‌లో మారుతి ఉంది. కాకపోతే ఈ కారు పూర్తి స్పెసిఫికేషన్లు, ధర వివరాలను కంపెనీ ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

**2. హీరో స్ప్లెండర్ ప్లస్ ఫ్లెక్స్ ఫ్యూయల్:**

దేశంలోనే అత్యధికంగా అమ్ముడయ్యే బైక్ 'స్ప్లెండర్' ఇప్పుడు సరికొత్త ఫ్లెక్స్-ఫ్యూయల్ మోడల్ వచ్చేసింది. ఈ మోటార్ సైకిల్ జు20 నుండి జు85 ఇంధన బ్లెండ్స్‌తో ఈజీగా నడుస్తుంది. ఇందులో 97.2 సీసీ ఇంజన్‌ను అమర్చారు. ఇది జు85 ఫ్యూయల్‌పై నడుస్తున్నప్పుడు 8వేల ఆర్‌పీఎమ్ వద్ద 6.3 కిలోవాట్ల పవర్, అలాగే 6వేల ఆర్‌పీఎమ్ వద్ద 8.3 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో హీరో కంపెనీకి చెందిన పేటెంటెడ్ 'అ3ూ' టెక్నాలజీ, డిజిటల్-అనలాగ్ మీటర్, సైడ్-స్టాండ్ ఇంజన్ కట్-ఆఫ్ ఫీచర్, ట్యూబ్‌లెస్ టైర్లను ఇచ్చారు. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ.82వేల 710 గా నిర్ణయించారు.

**3. హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ ఫ్లెక్స్ ఫ్యూయల్:**

స్ప్లెండర్‌తో పాటు హీరో మోటోకార్ప్ తన బడ్జెట్ బైక్ అయిన హెచ్‌ఎఫ్ డీలక్స్‌ను కూడా ఫ్లెక్స్-ఫ్యూయల్ వేరియంట్‌లో లాంచ్ చేసింది. ఇందులో కూడా స్ప్లెండర్ లాగే 97.2 సీసీ ఇంజన్ ఉంటుంది. ఇది కూడా జు85 ఇంధనంపై సేమ్ 6.3 కిలోవాట్ల పవర్, 8.3 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. ఇథనాల్ ఇంధనానికి తట్టుకునేలా దీని ఫ్యూయల్ సిస్టమ్ విడిభాగాలను, ఈసీయూను కంపెనీ అప్‌గ్రేడ్ చేసింది. మిగిలిన ఫీచర్లు అన్నీ స్ప్లెండర్ లాగే ఉన్నప్పటికీ.. దీని ధర మాత్రం కాస్త తక్కువగా ఎక్స్-షోరూమ్ ధర రూ.72వేల 792గా ఉంది.

ూూూ =జూూణ : లాభాలతో ప్రారంభమై భారీ నష్టాల్లో క్లోజ్ అయిన స్టాక్ మార్కెట్స్..

**ఇవి మార్కెట్లోకి ఎప్పుడు వస్తాయి?**

హీరో మోటోకార్ప్ సంస్థ తన ఫ్లెక్స్-ఫ్యూయల్ బైకులను మొదటగా జూలై 2026 నుండి ఢిల్లీ, మహారాష్ట్రలోని కొన్ని సెలక్ట్ చేసిన ప్రాంతాల్లో అందుబాటులోకి తెస్తామని, ఆ తర్వాత దేశవ్యాప్తంగా రోల్‌అవుట్ చేస్తామని ప్రకటించింది. ఇక మారుతి సుజుకి తన వ్యాగన్‌ఆర్ ఫ్లెక్స్ ఫ్యూయల్ కారు షోరూమ్ లభ్యత, డెలివరీ టైమ్‌లైన్‌ను త్వరలోనే అనౌన్స్ చేయనుంది. మొత్తానికి తక్కువ ఖర్చుతో పర్యావరణానికి మేలు చేసే సరికొత్త రైడ్‌కు భారత్ రెడీ అవుతోంది. దీనికి తగినట్లుగానే జు85 పెట్రోల్ స్టేషన్లను కూడా నెమ్మదిగా రోలౌట్ చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తన రోడ్ మ్యాప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## PF అకౌంట్ ఉందా? ఇప్పుడే ఈ-నామినేషన్ చేయండి.. లేదంటే రూ.7 లక్షల ఇన్సూరెన్స్ కోల్పోతారు




మనం కష్టపడి సంపాదించే జీతంలో పీఎఫ్ కట్ అవుతుంటే.. అబ్బా శాలరీ తగ్గిపోతుందని చాలామంది ఫీలవుతుంటారు. ఆ పీఎఫ్ అకౌంట్ వెనుక ఫ్యామిలీకి కొండంత అండగా నిలిచే ఒక అదిరిపోయే ఉచిత ఇన్సూరెన్స్ స్కీమ్ ఉందనే విషయం చాలా మందికి తెలియదు. అవును అదే 'EDLI' (ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్) స్కీమ్. దీని ద్వారా ఒక ఉద్యోగి సర్వీసులో ఉండగా చనిపోతే.. వారి కుటుంబానికి రూ.7 లక్షల వరకు ఉచిత ఇన్సూరెన్స్ సొమ్ము లభిస్తుంది.
అయితే ఈ డబ్బులు మీ ఫ్యామిలీకి ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో అందాలంటే ఒక చిన్న పని వెంటనే చేయాలని ఈపీఎఫ్ఓ తాజాగా హెచ్చరించింది. అదే.. మీ పీఎఫ్ అకౌంట్‌కు 'ఈ-నామినేషన్' అప్‌డేట్ చేయటం.
ఈ EDLI స్కీమ్ అనేది ప్రైవేట్ రంగ ఉద్యోగుల కోసం ప్రభుత్వం కల్పించిన ఒక అద్భుతమైన సోషల్ సెక్యూరిటీ బెనిఫిట్. దీని కోసం ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం కట్టాల్సిన అవసరం లేదు. ఈ ప్రీమియం మొత్తాన్ని కంపెనీ యజమానులే భరిస్తారు. పీఎఫ్ అకౌంట్ ఉన్న ప్రతి ఉద్యోగికి ఇది ఆటోమేటిక్‌గా వర్తిస్తుంది. దీని కింద కనీస ఇన్సూరెన్స్ మొత్తం రూ.రెండున్నర్ల లక్షల నుంచి గరిష్టంగా రూ.7 లక్షల వరకు లభిస్తుంది. పైగా ఈ డబ్బుపై ఎలాంటి పన్నులు కట్టక్కర్లేదు.. పూర్తిగా ట్యాక్స్ ఫ్రీ.

**ఈ-నామినేషన్ ఎందుకు ముఖ్యం?**

ఒకవేళ ఉద్యోగికి ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే.. ఆ కష్ట కాలంలో వారి కుటుంబ సభ్యులు ఆఫీసుల చుట్టూ తిరిగి ఇబ్బంది పడకూడదని ఈపీఎఫ్ఓ ఈ ఆన్‌లైన్ నామినేషన్ సౌకర్యాన్ని తెచ్చింది. ఒకవేళ నామినీ వివరాలు అప్‌డేట్ చేయకపోతే, లీగల్ హెయిర్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి తిరగాల్సి వస్తుంది. అదే ఈ-నామినేషన్ ఉంటే.. కేవలం 30 రోజుల్లోనే క్లెయిమ్ సెటిల్ అయిపోతుంది. ఒకవేళ 30 రోజులు దాటితే ఈపీఎఫ్ఓ ఏకంగా 12% వడ్డీతో కలిపి ఆ సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది.

**ఒకేసారి మూడు లాభాలు..**

ఉద్యోగి మరణించిన తర్వాత నామినీకి కేవలం ఇన్సూరెన్స్ డబ్బులే కాదు.. పీఎఫ్ అకౌంట్లో ఉన్న బ్యాలెన్స్ వడ్డీతో సహా అందుతుంది. దాంతో పాటు ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ ద్వారా జీవిత భాగస్వామికి ప్రతి నెలా పెన్షన్ కూడా వస్తుంది. పిల్లలు ఉంటే వారికి కూడా దీని నుంచి ప్రయోజనం ఉంటుంది.
పెళ్లి కావడం, పిల్లలు పుట్టడం లాంటి జీవితంలో వచ్చే మార్పులను బట్టి నామినీ వివరాలను ఎప్పటికప్పుడు ఈపీఎఫ్ఓ పోర్టల్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. లేట్ చేయకుండా ఇప్పుడే మీ ఖాూచీ పోర్టల్‌లోకి లాగిన్ అయి నామినీని యాడ్ చేసుకోండి. ఫ్యామిలీ భవిష్యత్తుకు భరోసా ఇవ్వండి ఒక్క రూపాయి కూడా అదనపు ఖర్చు లేకుండానే.

## ఉద్యోగుల ప్రతి కమ్యూనికేషన్ ఏఐతో ట్రాక్ చేస్తున్న కాగ్నిజెంట్.. రూ.1900 కోట్ల బిజినెస్ సీక్రెట్!

మనం ఆఫీసులో కొలీగ్స్‌తో చాట్ చేస్తున్నప్పుడు, క్లయింట్లకు ఈమెయిల్స్ పంపుతున్నప్పుడు లేదా మీటింగుల్లో మాట్లాడుతున్నప్పుడు.. అదంతా కేవలం పని కోసమే అనుకుంటాం. కానీ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ మాత్రం ఆ చాట్స్, ఈమెయిల్స్ వెనుక దాగున్న బిజినెస్ అవకాశాలను వెతికి పట్టుకుంటోంది. అవును ఉద్యోగుల రోజువారీ ఆన్‌లైన్ ఇంటిరాక్షన్స్, ఈమెయిల్స్, మీటింగ్స్ డేటాను AI ద్వారా అనలైజ్ చేసి.. కాగ్నిజెంట్ ఏకంగా రూ.1,900 కోట్ల సరికొత్త సేల్స్ పైప్‌లైన్‌ను సృష్టించింది. కంపెనీ సీఈఓ రవికుమార్ ఈ సరికొత్త విషయాన్ని ఏఐ ఫోరమ్‌లో వెల్లడించారు. ఈ టెక్నాలజీని 'కాంటెక్స్ట్ ఇంజనీరింగ్' అని పిలుస్తున్నారు. సాధారణంగా సేల్స్ టీమ్స్‌కి దొరకని ఎన్నో వ్యాపార అవకాశాలు ఉద్యోగుల ఈమెయిల్స్, చాట్స్‌లో దాగి ఉంటాయట. వాటిని బయటకు తీయడమే ఈ సిస్టమ్ పని. ఈ ఏడాది చివరి నాటికి ఈ టెక్నాలజీ ద్వారా ఏకంగా రూ.9వేల 500 కోట్ల బిజినెస్ సృష్టించాలని కాగ్నిజెంట్ టార్గెట్‌గా పెట్టుకుంది.ఇంతకీ ఈ సిస్టమ్ ఎలా పనిచేస్తుందంటే.. కాగ్నిజెంట్ దీని కోసం ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుమారుడు రోహన్ మూర్తి కో-ఫౌండర్‌గా ఉన్న 'వర్క్‌ఫ్యాబ్రిక్' అనే స్టార్టప్‌తో జతకట్టింది. ఈ ప్లాట్‌ఫామ్ సేల్స్, సపోర్ట్, డెలివరీ, ఫైనాన్స్ విభాగాల్లోని ఉద్యోగుల డేటాను పరిశీలించి, ప్రతి




క్లయింట్ అకౌంట్‌కు ఒక డిజిటల్ ట్విన్ ను క్రియేట్ చేస్తుంది.ఉదాహరణకు.. ఒక క్లయింట్ తన ఇంజనీరింగ్ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తున్నట్లు, క్వాలిటీ అస్యూరెన్స్ బడ్జెట్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు ఒక ఉద్యోగి చాట్‌లో లేదా ఈమెయిల్‌లో సిగ్నల్ దొరికితే.. వెంటనే ఈ ఏఐ సిస్టమ్ అలర్ట్ అవుతుంది. 'సదరు క్లయింట్‌కు క్వాలిటీ అస్యూరెన్స్ ఆప్టిమైజేషన్ ప్లాన్‌ను ఆఫర్ చేయండి' అని కాగ్నిజెంట్ సేల్స్ టీమ్‌కు అది ప్రోయాక్టివ్‌గా రికమండ్ చేస్తుంది. అలాగే ప్రాజెక్టుల్లో వచ్చే సమస్యలను ముందే గుర్తించి హెచ్చరిస్తుంది.
కేవలం సేల్స్ కోసమే కాదు.. ఆఫీసులో సరైన ఉద్యోగికి సరైన ప్రాజెక్ట్ కేటాయించడానికి కూడా కాగ్నిజెంట్ దీనిని వాడుతోంది. రెజ్యూమేలు, స్కిల్ డేటాబేస్‌లను నమ్ముకోకుండా.. ఒక ఉద్యోగి అసలు ఎలాంటి పనులు చేస్తున్నాడో వారి ఇంటరాక్షన్స్ ఆధారంగా గుర్తించి ప్రాజెక్టుల్లోకి తీసుకుంటున్నారట.మొత్తానికి ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కేవలం కోడింగ్ రాసి పనులను ఆటోమేట్ చేసేవారు. ఏఐ యుగంలో కంపెనీలోని సమాచారాన్ని సరిగ్గా వాడుకుని నిర్ణయాలు తీసుకోవడమే 'కాంటెక్స్ట్ ఇంజనీరింగ్'. మెటా లాంటి సంస్థలు కూడా ఉద్యోగుల మౌస్ మూవ్‌మెంట్స్, కీబోర్డ్ స్ట్రోక్స్‌ని ట్రాక్ చేస్తూ ఏఐ ఏజెంట్లను తయారు చేస్తున్న వేళ కాగ్నిజెంట్ వేసిన ముందడుగు ఐటీ రంగంలో సరికొత్త ట్రెండ్‌కు తెరలేపింది.

# సావరిన్ గోల్డ్ బాండ్లు: పెట్టుబడిదారులకు కాసుల వర్షం

## సావరిన్ గోల్డ్ బాండ్ల ముందస్తు విత్‌డ్రాకు ఆర్బీఐ గ్రీన్ సిగ్నల్

## 2019-20 సిరీస్ VII యూనిట్‌కు రూ. 15,275గా ధర ఖరారు

## పెట్టుబడిదారులకు 300 శాతానికి పైగా భారీ లాభాలు

## లక్ష రూపాయల పెట్టుబడి విలువ రూ. 4 లక్షలకు పైగా వృద్ధి

సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ) పెట్టుబడిదారులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తీపి కబురు అందించింది. 2019-20 సిరీస్-ఎ×× బాండ్ల ముందస్తు విత్ డ్రా (ప్రీమెచ్యూర్ రిడంప్షన్) ధరను యూనిట్‌కు రూ. 15,275గా ఖరారు చేసింది. ప్రస్తుతం పసిడి ధరలు రికార్డు స్థాయిలో కొనసాగుతుండటంతో, ఇన్వెస్టర్లకు ఊహిరని రీతిలో భారీ లాభాలు దక్కనున్నాయి.

2019 డిసెంబర్ 10న జారీ చేసిన ఈ బాండ్లకు ఐదేళ్ల కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో, నిబంధనల ప్రకారం ముందస్తుగా నగదుగా మార్చుకునే వెసులుబాటును ఆర్‌బీఐ కల్పించింది. ఈ బాండ్లు జారీ చేసిన సమయంలో ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసిన వారికి గ్రాము రూ. 3,745కే లభించాయి. ప్రస్తుత రిడంప్షన్ ధర ప్రకారం చూస్తే, ప్రతి గ్రాముపై సుమారు రూ. 11,530 మేర లాభం చేకూరుతోంది. ఇది దాదాపు 308 శాతం రాబడికి సమానం. ఉదాహరణకు, అప్పట్లో ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన వారి పెట్టుబడి విలువ ప్రస్తుతం సుమారు రూ. 4.08 లక్షలకు చేరుకుంది. దీనికి అదనంగా ఏటా లభించే 2.5 శాతం వడ్డీ ప్రయోజనం కూడా ఇన్వెస్టర్లకు దక్కుతుంది.

ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) వెల్లడించిన గత మూడు పనిదినాల (జూన్ 5, 8, 9) ముగింపు ధరల సగటు ఆధారంగా ఆర్‌బీఐ ఈ రిడంప్షన్ ధరను నిర్ణయించింది.999 స్వచ్ఛత కలిగిన బంగారం సగటు ధరను ఇందుకు ప్రామాణికంగా తీసుకున్నారు. భౌతిక బంగారంతో పోలిస్తే ఎటువంటి నిల్వ సమస్యలు, భద్రతాపరమైన ఆందోళనలు లేని సావరీన్ గోల్డ్ బాండ్లను ప్రభుత్వం తరపున ఆర్‌బీఐ జారీ చేస్తుంది.



ఈ బాండ్ల మొత్తం కాలపరిమితి 8 ఏళ్లు కాగా, ఐదేళ్ల తర్వాత విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. బాండ్లను మెచ్యూరిటీ వరకు (8 ఏళ్లు) కొనసాగిస్తే మూలధన లాభాలపై పన్ను మినహాయింపు లభిస్తుంది. ముందస్తుగా విత్‌డ్రా చేసుకోవాలనుకునే వారు సంబంధిత బ్యాంకులు, పోస్టాఫీసులు లేదా డిపాజిటరీల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌బీఐ సూచించింది.

# క్వశ్చన్ పేపర్‌కు, ఆన్సర్ కీకి పొంతన లేదు.. సీయూఈటీ విద్యార్థుల ఆవేదన

**సీయూఈటీ యూజీ 2026 ప్రాథమిక ఆన్సర్ కీలో తప్పులు**

**క్వశ్చన్ ఐడీలు, ప్రశ్నపత్రంలోని ఐడీలతో సరిపోలడం లేదని ఆరోపణలు**

**సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్టీఏ దృష్టికి తీసుకువెళ్లిన పలువురు విద్యార్థులు**

**ఫిర్యాదులపై స్పందించిన ఎన్టీఏ.. ఆందోళన వద్దని విద్యార్థులకు సూచన**

**అభ్యంతరాలు తెలిపేందుకు అధికారిక వెబ్ సైట్ ద్వారా అవకాశం**



కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ (జఖజు ఖ+) 2026 ప్రాథమిక ఆన్సర్ కీపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ) విడుదల చేసిన ఈ కీలో, తమ ప్రశ్నాపత్రాల్లోని క్వశ్చన్ ఐడీలకు, ఆన్సర్ కీలోని ఐడీలకు మధ్య పొంతన లేదని పలువురు అభ్యర్థులు ఫిర్యాదు చేస్తున్నారు.ఎన్టీఏ తన అధికారిక వెబ్ సైట్‌లో ఆన్సర్ కీ, రికార్డెడ్ రెస్పాన్స్‌లు, ప్రశ్నాపత్రాలను అందుబాటులో ఉంచిన కొద్దిసేపటికే ఈ సమస్య వెలుగులోకి వచ్చింది. జూన్ 9న ఓ విద్యార్థి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' లో స్క్రీన్‌షాట్‌లను జత చేస్తూ, "నా క్వశ్చన్ ఐడీలు దేనితోనూ సరిపోలడం లేదు, దీనిపై వివరణ ఇవ్వండి ఏచీూబిజుఇఖఎం?" అని పోస్ట్ చేశారు. దీనిపై ఎన్టీఏ వెంటనే స్పందిస్తూ, తదుపరి విచారణ నిమిత్తం అప్లికేషన్ నంబర్‌ను డైరెక్ట్ మెసేజ్ చేయాలని సదరు విద్యార్థికి సూచించింది.సీయూఈటీ యూజీ 2026 పరీక్షలు మే 11 నుంచి 31 వరకు, అలాగే జూన్ 6, 7 తేదీల్లో నిర్వహించారు. విద్యార్థులు తమ సమాధానాలను సరిచూసుకుని, ఏవైనా పొరపాట్లు ఉంటే అభ్యంతరాలు తెలిపేందుకు వీలుగా ఈ ప్రాథమిక కీని విడుదల చేశారు. ప్రతి ప్రశ్నకు నిర్ణీత రుసుము చెల్లించి అభ్యంతరాలు నమోదు చేసుకోవచ్చని ఎన్టీఏ తెలిపింది. అందిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ సమీక్షించిన తర్వాతే తుది కీ, ఫలితాలను వెల్లడిస్తారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆందోళన చెందవద్దని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్ సైట్ ద్వారానే తెలపాలని నమోదు చేయాలని కోరింది.

ప్రస్తుతానికి, ఈ సాంకేతిక సమస్యను ఎదుర్కొంటున్న విద్యార్థులు తమ దరఖాస్తు వివరాలు, రెస్పాన్స్ షీట్లు, ప్రశ్నాపత్రాలను క్షుణ్ణంగా సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సరైన ఆధారాలతో పోర్టల్ ద్వారా అభ్యంతరాలు నమోదు చేస్తే, తుది కీలో మార్పులు చేసే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు ఈ స్కోర్‌లే ప్రతిపాదిక కావడంతో, ఇటువంటి సాంకేతిక లోపాలు విద్యార్థుల్లో తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయి. అభ్యర్థుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని ఎన్టీఏ భరోసా ఇచ్చింది.

# రియల్ మీ నుంచి కొత్త స్మార్ట్ ఫోన్.. భారీ బ్యాటరీ బ్యాకప్ తో బడ్జెట్ ఫోన్

తక్కువ ధరలో స్మార్ట్ ఫోన్ కొనాలనుకుంటున్నారా..? ఎక్కువ కాలం వచ్చే బ్యాటరీ ఉన్న స్మార్ట్ ఫోన్ కోసం ఎదురు చూసే వారికి ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ కంపెనీ రియల్ మీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. లేటెస్ట్ ఫీచర్లు, ఎక్కువ రోజులు వచ్చే బ్యాటరీ, ఫాస్ట్ ఛార్జింగ్ తో కొత్త స్మార్ట్ ఫోన్ ను ఇండియాలో విడుదల చేసింది. ఈ కొత్త ఫోన్ లో ఏమేం ఫీచర్లు ఉన్నాయి.. బ్యాటరీ బ్యాకప్, ధర, స్టోరేజీ, డిస్ ప్లే, ఏఐ ఫీచర్లు ఎలా ఉన్నాయో ఓ సారి లుక్ ఏద్దాం..

రియల్‌వీT P4 సిరీస్‌లో కొత్తగా ౯4= 5+ స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఈ ఫోన్‌లో ప్రధాన ఆకర్షణ 8000పొూష్ట భారీ బ్యాటరీ. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే మూడు రోజుల వరకు ఉపయోగించుకోవచ్చని కంపెనీ చెబుతోంది. 45ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ కూడా ఉంది.ఈ స్మార్ట్ ఫోన్ 6.8 అంగుళాల 144ఎఓ డిస్‌ప్లేతో వస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. గేమింగ్ కోసం ప్రత్యేక వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్‌ను కూడా అందించారు.కెమెరా విషయానికి వస్తే.. 50 మెగాపిక్సెల్ AI రియర్ కెమెరా, పలు AI ఫీచర్లతో అందుబాటులో ఉంది. అలాగే గూగుల్ జెమినీ సపోర్ట్, AI టెక్స్ట్ స్కానర్, యాంటీ థెఫ్ట్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. ధరల విషయానికి వస్తే.. 4GB+128GB వేరియంట్ ధర రూ.18వేల999 నుంచి ప్రారంభమవుతుంది. తొలి సేల్‌లో రూ.2వేల బ్యాంక్ ఆఫర్‌తో ద ఈ ఫోన్‌ను రూ.16వేల999కే కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఫ్లిప్‌కార్ట్, రియల్‌మీ వెబ్‌సైట్‌లో టైటానియం గ్లేర్, ద సిల్వర్ గ్లేర్, లావెండర్ గ్లేర్ రంగుల్లో ఈ స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి రానుంది.




# మిశ్రమంగా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు

**స్వల్ప లాభాలతో ముగిసిన సెన్సెక్స్ సూచీ**

**నష్టాల్లోకి జారుకున్న జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ**

**మెటల్, రియల్టీ షేర్లలో భారీగా అమ్మకాలు**

**రాణించిన ఎఫ్ఎమ్‌సీజీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లు**

**లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు**





భారతీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి మిక్స్‌డ్‌గా స్థిరపడ్డాయి. సెన్సెక్స్ స్వల్ప లాభాలతో ముగియగా.. నిఫ్టీ నష్టాల్లోకి జారుకుంది. ట్రేడింగ్ ఆరంభంలో లాభాలు కనిపించినప్పటికీ ద్వితీయార్థంలో మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, స్థిరాస్తి రంగాల షేర్లలో భారీగా లాభాల స్వీకరణ కనిపించింది. దీంతో మార్కెట్లు గరిష్ఠ స్థాయిల నుంచి వెనక్కి తగ్గాయి. చివరకు సెన్సెక్స్ 64.42 పాయింట్లు లాభపడి 73,983.18 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 27.15 పాయింట్లు నష్టపోయి 23,214.95 వద్ద ముగిసింది. నిఫ్టీ షేర్లలో హిందాల్కో ఇండస్ట్రీస్, కోల్ ఇండియా, ఓఎన్‌జీసీ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మీడియా, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ రియల్టీ రంగాలు నష్టాలు మూటగట్టుకున్నాయి. దీనితో పాటు మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్ షేర్లపై విక్రయాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ మిడ్-క్యాప్ సూచీ 1.49 శాతం, నిఫ్టీ స్మాల్-క్యాప్ సూచీ 1.33 శాతం చొప్పున పతనమై ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. కొన్ని దిగ్గజ షేర్లు భారీ నష్టాల నుంచి మార్కెట్లను గట్టెక్కించాయి. సెన్సెక్స్‌లో హిందుస్థాన్ యూనిలీవర్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల బాట పట్టి సూచీని గ్రీన్ జోన్‌లో నిలబెట్టాయి. ముఖ్యంగా నిఫ్టీ ఎఫ్ఎమ్‌సీజీ సూచీ ఒక శాతానికి పైగా లాభపడగా ప్రైవేట్ బ్యాంకులు, కెమికల్ రంగాలు కూడా రాణించాయి.

# చమురు మంట, డాలర్ దెబ్బ.. భారీగా పతనమైన బంగారం, వెండి



అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం, అమెరికా డాలర్ విలువ బలపడటంతో బుధవారం దేశీయ, అంతర్జాతీయ విపణిలో బంగారం, వెండి ధరలు భారీగా క్షీణించాయి. అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు నెలకొనడంతో చమురు ధరల ఒక్కసారిగా పుంజుకున్నాయి. ఇది ద్రవ్యోల్బణం భయాలను రేకెత్తించడంతో, సురక్షిత పెట్టుబడిగా పరిగణించే బంగారంపై ప్రతికూల ప్రభావం పడింది.ఢిల్లీ మార్కెట్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర పన్నులతో కలిపి రూ. 4,300 మేర తగ్గి రూ. 1.56 లక్షలకు చేరుకుంది. అదేవిధంగా, కిలో వెండి ధర సుమారు రూ. 10,000 పతనమై రూ. 2.45 లక్షలకు దిగివచ్చింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు దాదాపు 90 డాలర్లు క్షీణించి 4,168 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. వెండి ధర కూడా 2.24 శాతం మేర తగ్గి ఔన్సుకు 63.87 డాలర్లుగా నమోదైంది.మధ్యప్రాచ్యంలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, హార్ముజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాకు ఆటంకం కలగవచ్చనే ఆందోళనలతో క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 90 డాలర్ల మార్కును దాటింది. ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచుతుందని, తద్వారా వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీంతో వడ్డీ ఆదాయం లేని పసిడి, వెండి వంటి ఆస్తులపై పెట్టుబడిదారుల ఆసక్తి సన్నగిల్లింది. అదే సమయంలో డాలర్ విలువ బలపడటం కూడా బులియన్ మార్కెట్‌పై ఒత్తిడిని మరింత పెంచింది.



# రెటీనా మీద వయసు దెబ్బ

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు.

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. కంట్లోకి కాంతి ప్రవేశించటం ద్వారానే సమస్త ప్రపంచం కనిపిస్తుంది. కంటి వెనకాల ఉండే రెటీనా చేసే పని ఇదే. దీని మధ్య భాగమే మాక్యులా. ఇది రెటీనాలో 2% మాత్రమే ఆక్రమిస్తుంది గానీ మెదడులో చూపునకు సంబంధించి పనుల్లో 50% పాలు పంచుకుంటుంది. రెటీనా మిగతా భాగం మొత్తం దృశ్యాన్ని చూపిస్తే.. మాక్యులా స్పష్టమైన చూపును ప్రసాదిస్తుంది. ఉదాహరణకు- పుస్తకం ముందేసుకున్నామనుకోండి. చూడటానికి మొత్తం పుస్తకమంతా కనిపిస్తుంది గానీ చదువుతున్నప్పుడు అక్షరాల మీదే దృష్టి సారిస్తాం కదా. అవి స్పష్టంగా కనిపించటానికి తోడ్పడేది మాక్యులానే. రంగురంగుల దృశ్యాలు సవివరంగా కనిపించటానికి తోడ్పడే కోన్స్ కణాలూ దీనిలోనే పెద్ద మొత్తంలో ఉంటాయి. అందుకే దీనికి రక్త ప్రసరణా ఎక్కువ అవసరమవుతుంది. వయసు మీద పడుతున్నకొద్దీ ఇది క్షీణిస్తూ రావటమే సమస్యగా పరిణమిస్తుంది. అందుకే దీన్ని ఏజ్ రిలేటెడ్ మాక్యులా డీజనరేషన్ (ఏఎండీ లేదా ఏఆర్ఎండీ) అంటారు.

## ఏంటీ సమస్య?

రెటీనాలో పది పొరలుంటాయి. అన్నింటికన్నా వెనక ఉండేది రెటినల్ పిగ్మెంట్ ఎపిథిలియం (ఆర్‌పీఈ). దీని ముందుభాగంలోనే రాడ్స్, కోన్స్ కణాలుంటాయి. తక్కువ కాంతికి స్పందించే రాడ్స్ రాత్రి చూపునకు తోడ్పడతాయి. ప్రకాశవంతమైన కాంతికి స్పందించే కోన్స్ కణాలు పగటి దృశ్యాలకు కీలకం. మాక్యులా క్షీణతలో కోన్స్ దెబ్బతింటాయి కాబట్టి దృశ్యక్షేత్రంలో మధ్య భాగం మసకబారుతుంది. చుట్టుపక్కల దృశ్యాలు మాత్రం బాగానే కనిపిస్తాయి. ఉదాహరణకు- ముల్లులతో కూడిన గడియారం వంక చూస్తున్నారనుకోండి. అంకెలు కనిపిస్తుంటాయి గానీ ముల్లులు కనిపించవన్నమాట. రంగులూ అంత స్పష్టంగా కనిపించవు.

## రెండు రకాలు

మాక్యులా క్షీణతలో పొడి (డ్రై), తడి (వెట్) అని రెండు రకాలున్నాయి. సాధారణంగా 90% మందిలో పొడి రకమే కనిపిస్తుంది. మిగతా 10 శాతం మందిలో తడి రకం కనిపిస్తుంది. పొడి రకం నెమ్మదిగా ముదురుతూ వస్తుంది. అందువల్ల క్రమంగా చూపు తగ్గుతూ వస్తుంది. అదే తడి రకంలో ఉన్నట్టుండి చూపు తగ్గుతుంది.

**పొడి రకం:** రక్త ప్రసరణ తగ్గటం, వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) ప్రేరేపితం కావటం వల్ల ఆర్‌పీఈ కణాలు దెబ్బతినొచ్చు. వృద్ధాప్య ప్రక్రియలో భాగంగానూ ఇవి క్షీణించొచ్చు. దీంతో అక్కడ పసుపుపచ్చ ముద్దలు (డ్రుసెన్స్) ఏర్పడతాయి. మాక్యులా క్షీణతకు బీజం ఇవే. డ్రుసెన్స్ క్రమంగా ఒకదాంతో మరోటి కలుస్తూ రావటం వల్ల చూపు తగ్గటం ప్రారంభమవుతుంది. మొదట్లో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మధ్యస్థ దశలో చీకట్లో సరిగా కనిపించకపోవచ్చు. తుది దశలో లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. మరోవైపు షడ్భుజి ఆకారంలో ఉండే ఆర్‌పీఈ కణాల అమరిక మారిపోయి, చిందరవందరగా అవుతాయి. ఇవి ఒకదాని మీదికి మరోటి చేరినప్పుడు మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. అనంతరం కణాలు చనిపోవటం వల్ల ఆ భాగం నునుపుగా అవుతుంది. దీంతో అదంతా తెల్లగా అవుతుంది. ఈ స్థితిలో చాలావరకూ చూపు దెబ్బతిని పోతుంది.

**తడి రకం:** ఆర్‌పీఈ కణాలు చనిపోవటం వల్ల అక్కడ మరమ్మతు ప్రక్రియ మొదలవుతుంది. దీనికి రక్తాన్ని సరఫరా చేయటానికి కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. కాకపోతే ఇవి చిట్లటం.. వీటిల్లోంచి ద్రవం, రక్తం లీక్ కావటమే సమస్యగా పరిణమిస్తుంది. లీక్ అయిన రక్తం గూడుకట్టి హఠాత్తుగా చూపు తగ్గిపోతుంది.

## లక్షణాలు, సంకేతాలు

మాక్యులా క్షీణతలో చూపు నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది. చివరికి పూర్తిగా చూపు పోతుంది. తొలిదశలో వస్తువులు వంకరగా.. చిన్నగా లేదా పెద్దగా కనిపిస్తుంటాయి (మెటామార్ఫా ప్సియా). సమస్య ముదురుతున్నకొద్దీ మధ్యభాగంలోని దృశ్యాలు మసక బారుతూ వస్తాయి (స్కోటోమా). తడిరకంలో మధ్యలోని దృశ్యాలు కనిపించటం హఠాత్తుగా ఆగుతుంది.

చీకటి గదిలోకి వెళ్లినప్పుడు కళ్లు ఆ వెలుగుకు అలవాటు పడటానికి ఎక్కువ సమయం పట్టటం.

రంగులు సరిగా కనిపించకపోవటం. అంతా నలుపు, తెలుపు మాదిరిగా కనిపించటం.

వస్తువుల అంచులు స్పష్టంగా తెలియక పోవటం.

పడుకున్నప్పుడు కంట్లో లైట్లు వెలుగుతున్నట్టు అనిపించటం.

కంటి ముందు ఏవో తిరుగుతున్నట్టు, కదులు తున్నట్టు భ్రాంతి కలగటం.

అందరికీ అన్ని లక్షణాలు ఉండాల్సిన పనిలేదు. కొందరికి కొన్నే ఉండొచ్చు. ఇలాంటివి గమనిస్తే మాక్యులా క్షీణించి ఉండొచ్చని అనుమానించాలి.

## నిర్ధారణ ఎలా?

మాక్యులా క్షీణతను గుర్తించటానికి లక్షణాలే కీలకం. దీన్ని అనుమానిస్తే ముందుగా చూపు ఎలా ఉంది? రంగులు కనిపిస్తున్నాయా? లేదా? అనేవి పరీక్షిస్తారు. ఆమ్స్లర్ గ్రిడ్ పరీక్ష కూడా చేస్తారు. ఇందులో అడ్డం, నిలువు గీతలతో కూడిన గ్రిడ్‌ను చూడమంటారు. మామూలుగానైతే గీతలు తిన్నగా కనిపించాలి. కానీ ఏఎండీ గలవారిలో గ్రిడ్ మధ్యలో గీతలు చెదిరిపోయినట్టుగా, వంకరటింకరగా కనిపిస్తాయి. అనంతరం కళ్లలో చుక్కల మందు వేసి, రెటీనా విప్పారిన తర్వాత.. ఆప్తల్మోస్కోపీ, స్లిట్‌ల్యాంప్ పరీక్షలు చేస్తారు. వీటితో చాలావరకూ సమస్య బయటపడుతుంది.

ఓసీటీ: మాక్యులా క్షీణతను నిర్ధారించటానికి ఆక్యులర్ కొహెరెన్స్ టోమోగ్రామ్ (ఓసీటీ) పరీక్ష కీలకం. ఇదే ప్రామాణికం. ఇది 3డీలో రెటీనా చిత్రాలు తీస్తుంది. ఇందులో కణాలు చనిపోయినచోట రెటీనా పలుచగా అవటం, కొత్త రక్తనాళాలు ఏర్పడటం, రక్తం గూడు కట్టడం వంటి మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. దీంతో సమస్య ఎక్కడుందో, ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తాయి. ఇప్పుడు యాంజియోగ్రామ్‌తో కూడిన ఓసీటీ పరీక్ష (ఓసీటీఏ) కూడా అందుబాటులో ఉంది. ఇది రెటీనాలోని పొరలను విడివిడిగా చిత్రాలు తీసి చూపిస్తుంది. దీంతో సమస్య మరింత స్పష్టంగా బయటపడుతుంది.

ఫ్లోరోసీన్ యాంజియోగ్రఫీ: ఓసీటీతోనూ సమస్య స్పష్టంగా తేలకపోతే ఇది అవసరమవుతుంది. ఇందులో సూది సాయంతో రక్తనాళం ద్వారా వర్ణద్రవ్యాన్ని పంపించి, ఫండస్ కెమెరాతో వేగంగా రెటీనా చిత్రాలు తీస్తారు. కొత్త రక్తనాళాలు ఎక్కడ లీక్ అవుతున్నాయి? ఎంత రక్తం లీక్ అవుతోంది? వంటి వివరాలు తెలుస్తాయి. ఇది జబ్బును నిర్ధరించటానికే కాకుండా.. లేజర్ చికిత్సతో లీక్ అవుతున్న రక్తనాళాలను మూసేయటానికీ వీలు కల్పిస్తుంది.

ముప్పు కారకాలు ఇవీ

వయసు: ప్రధాన కారణం ఇదే. యాభై ఏళ్ల లోపువారిలో మాక్యులా క్షీణించే అవకాశం చాలా తక్కువ. అదే 50-60 ఏళ్ల వయసువారిలో ప్రతి 200 మందిలో ఒకరికి క్షీణించొచ్చు. 60-70 ఏళ్లవారిలో ప్రతి వంద మందిలో ఒకరికి.. 70-80 ఏళ్లవారిలో వంద మందిలో ఇద్దరికి తలెత్తే అవకాశముంది. అదే 80 ఏళ్లు దాటితే ప్రతి వంద మందిలో 12 మందికి రావొచ్చు.

**చర్మం రంగు:** అదృష్టం కొద్దీ పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనకు మాక్యులా క్షీణత ముప్పు తక్కువ. ఎందుకంటే ఇది ముదురు, నలుపు చర్మం గలవారికన్నా తెల్ల చర్మం గలవారికి ఎక్కువగా వస్తుంది.

**పొగ తాగటం:** ఈ అలవాటు గలవారికి ఆరు రెట్లు ఎక్కువగా మాక్యులా క్షీణించే అవకాశముంది.

**ఇతర కారణాలు:** అధిక రక్తపోటు నియంత్రణలో లేకపోవటం, రక్తనాళాల్లో కొవ్వు పూడికలు ఏర్పడటం, చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, ఊబకాయం, కొవ్వు పదార్థాలు.. ముఖ్యంగా మాంసాహారం ఎక్కువగా తినటం, ఎండలో ఎక్కువగా తిరగటం, జన్యువుల వంటివీ కారణం కావొచ్చు.

## చికిత్స ఏంటి?

పొడి మాక్యులా క్షీణతను పూర్తిగా నయం చేయలేం. కానీ ముదరకుండా చూడొచ్చు. ఇందుకు పోషకాల చికిత్స మేలు చేస్తుంది. విటమిన్ సి, విటమిన్ ఇ, జింక్, రాగి, ల్యూటిన్, జియోగ్జాంతిన్‌తో కూడిన మాత్రలను రోజుకు ఒకటి చొప్పున ఆరు నెలల పాటు వేసుకోవాల్సి ఉంటుంది.

తడి మాక్యులా క్షీణతకు యాంటీవెజ్‌ఎఫ్ మందులు బాగా ఉపయోగపడతాయి. వీటిని సూది ద్వారా కంటి లోపలికి ఇస్తారు. ఇవి అసాధారణ రక్తనాళాల సంఖ్యను తగ్గిస్తాయి. ద్రవం, రక్తం ఎక్కువగా లీక్ కాకుండానూ చూస్తాయి. గూడు కట్టిన రక్తాన్ని కరిగిస్తాయి. కొందరికి లేజర్ సాయంతోనూ కొత్త రక్తనాళాలు మూసుకుపోయేలా చేయొచ్చు. దీంతో చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. గూడు కట్టిన రక్తం కరగటం వల్ల అంతకు ముందున్న చూపూ తిరిగి వస్తుంది.

## నివారించుకోవచ్చా?

ముందు నుంచే ఆహార, విహారాల్లో జాగ్రత్తలు పాటిస్తే మాక్యులా క్షీణించకుండా కాపాడుకోవచ్చు. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది సమతులాహారం తినటం. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. ఆహారంలో విటమిన్ సి, ఇ, ల్యూటిన్, జియాగ్జాంతిన్, జింక్, రాగితో కూడిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.


మాంసాహార కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలతో కూడిన చేపలు వంటివి తినటం మంచిది.

సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చొద్దు. ఒకవేళ అలవాటుంటే మానెయ్యాలి.

ఎక్కువగా ఎండలో తిరిగేవారు యూవీ ప్రొటెక్టెడ్ కళ్లద్దాలు ధరించాలి.

బరువు అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయం, బొజ్జ తగ్గించుకోవాలి. 80 ఏళ్లు దాటినవారు ఓసీటీ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరైనా మాక్యులా క్షీణత గలవారుంటే సంతానాన్ని కనే ముందు జన్యు కౌన్సెలింగ్ తీసుకోవాలి.

# మెదడుకు వ్యాయామ రక్ష



వయసు మీద పడుతున్నకొద్దీ మన విషయగ్రహణ సామర్థ్యం కొరవడుతూ వస్తుంటుంది. వ్యక్తులు, ప్రాంతాల పేర్లు మరచిపోతుంటాం. ఆలోచనలు కూడా గజిబిజిగా సాగుతుంటాయి. ఇవి తరచూ చూసేవే కావొచ్చు. మామూలువే కావొచ్చు. కానీ వయసుతో ముడిపడిన ఇలాంటి మేధో పరమైన లోపాలను అధిగమించే అవకాశం లేకపోలేదు. ఇందుకు సమర్థమైన మార్గముంది. అదేంటో తెలుసా? వ్యాయామం!

వ్యాయామం, శారీరక శ్రమతో గుండె సామర్థ్యం పుంజుకుంటుంది. కణాలు ఇన్సులిన్‌కు బాగా స్పందించటం వల్ల గ్లూకోజు జీవక్రియ సజావుగా సాగుతుంది. రక్తపోటు, కొలెస్ట్రాల్ తగ్గుతాయి. నిద్ర, మూడ్ మెరుగవుతాయి. రోగనిరోధక వ్యవస్థ చక్కగా పనిచేస్తుంది. ఇవన్నీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడేవే అయినప్పటికీ వ్యాయామం రకరకాల ప్రక్రియలతో మెదడు మీద నేరుగానూ ప్రభావం చూపుతుంది. వ్యాయామం అనంతరం కాలేయం నుంచి విడుదలయ్యే ఒక ఎక్సర్‌కైన్ విషయగ్రహణ సామర్థ్యం తగ్గటాన్ని నిలువరిస్తున్నట్టు సెల్ పత్రికలో ప్రచురితమైన తాజా అధ్యయనంలో తేలటమే దీనికి నిదర్శనం. ఇది వృద్ధ, అల్జీమర్స్ బారినపడ్డ ఎలుకల మీద చేపట్టినదే అయినా వ్యాయామం విషయంలో కొత్త కోణాలను బయటపెట్టింది.

## ఎక్సర్‌కైన్ల అండ

శ్రమ, వ్యాయామం చేసిన తర్వాత కాలేయం, ఎముకలకు అంటుకొనే కండరాలు, గుండె, మెదడు వంటి రకరకాల అవయవాల నుంచి ఎక్సర్‌కైన్లనే చిన్న అణువులు వెలువడి, రక్తంలో కలుస్తాయి. జీవ సమాచార వాహకాలుగా పనిచేసే వీటిల్లో ప్రొటీన్లు, హార్మోన్లు, పెప్టైడ్లు, లిపిడ్లు, న్యూక్లిక్ ఆమ్లాల వంటివి ఉంటాయి. వ్యాయామ ప్రయోజనాల విషయంలో ఇవే కీలకం. గుండె సామర్థ్యాన్ని పెంచటం, జీవక్రియను మెరుగుపరచటం లాంటి పనులకు తోడ్పడుతుంటాయి. ఈ అధ్యయనంలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకులు కాలేయం నుంచి విడుదలయ్యే జీపీఎల్‌డీ1 అనే ఎక్సర్‌కైన్ మీదే ప్రధానంగా దృష్టి సారించారు. వృద్ధ ఎలుకలతో వ్యాయామం చేయించటం ద్వారా దీని మోతాదులు పెరిగేలా చేశారు. అప్పుడవి చిన్న ఎలుకల మాదిరిగానే జ్ఞాపకశక్తి పరీక్షలో నెగ్గినట్టు గుర్తించారు. అంటే వయసుతో ప్రేరేపితమయ్యే విషయ గ్రహణ క్షీణతను జీపీఎల్‌డీ1 తగ్గిస్తోందన్నమాట.

## అడ్డంకిని అధిగమించి

రక్తంలోంచి మెదడులోకి హాని కారకాలు ప్రవేశించకుండా నిరంతరం ఒక రక్షణ పొర అడ్డుకుంటుంది. దీన్నే బ్లడ్-బ్రెయిన్ బ్యారియర్ అంటారు. వయసు మీద పడుతున్నకొద్దీ ఇందులో టీఎన్ఏపీ అనే ప్రొటీన్ పోగుపడుతూ వస్తుంది. ఇది క్రమంగా రక్షణ పొరను బలహీనం చేసి, లీకయ్యేలా చేస్తుంది. దీంతో హాని కారకాలు మెదడులోకి చేరి, వాపు ప్రక్రియను ప్రేరేపిస్తాయి. ఫలితంగా మెదడు కణాలు దెబ్బతింటూ వస్తాయి. అల్జీమర్స్‌కు దారితీసే ప్రొటీన్లు పోగవుతుంటాయి. మరోవైపు రక్షణ పొర దెబ్బతింటే మెదడు సామర్థ్యమూ కుంటుపడుతుంది. ఈ విషతుల్య ప్రొటీన్లను అంత సమర్థంగా బయటకు వెళ్లగొట్టలేదు. ఇక్కడే జీపీఎల్‌డీ ఆదుకుంటోంది. ఇది టీఎన్ఏపీ ప్రొటీన్‌ను విచ్ఛిన్నం చేయటం ద్వారా రక్షణ పొరను బలోపేతం చేస్తూ మెదడును కాపాడుతోంది. అందుకే ఈ విధానాన్ని అనుకరించటం ద్వారా కొత్త చికిత్సలను రూపొందించటం మీద పరిశోధకులు దృష్టి సారించారు.

## జీపీఎల్‌డీ1 ఒక్కటే కాదు

వ్యాయామం శరీరంలోని వివిధ భాగాలనూ ఉత్తేజితం చేస్తుంది. మెదడు పనితీరు కూడా రకరకాల అంశాలతో ముడిపడి ఉంటుంది. ఇటీవల సియోల్ నేషనల్ యూనివర్సిటీ, కొరియా బ్రెయిన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన మరో అధ్యయనంలో కండరాల నుంచి విడుదలయ్యే ఎక్సర్‌కైన్లు కూడా మేలు చేస్తున్నట్టు గుర్తించారు. ఇవి బ్లడ్ బ్రెయిన్ బ్యారియర్‌ను దాటుకొని మెదడులోకి ప్రవేశించటం ద్వారా మేధో సామర్థ్యం పెరిగేలా చేస్తున్నట్టు కనుగొన్నారు. జీపీఎల్‌డీ1 మాదిరిగా కాకుండా ఈ ఎక్సర్‌కైన్లు జ్ఞాపకాలు కుదురుకోవటానికి తోడ్పడే హిప్పోక్యాంపస్‌లో కొత్త నాడీ కణాలు ఏర్పడేలా ప్రోత్సహిస్తుండటం గమనార్హం. వ్యాయామ ప్రయోజనాలు ఏదో ఒక్క అణువు లేదా మార్గంతోనే ముడిపడి లేవని ఇది తెలియజేస్తోంది. అంటే వ్యాయామ బలం శరీరమంతటా ఒక సమన్వయంతో ప్రతిస్పందనలను ప్రేరేపించటంలో దాగుందన్నమాట.

# కౌంటీ క్రికెట్‌లోకి భారత యువ సంచలనం

- ఇంగ్లీష్ కౌంటీ జట్టు వార్విక్‌షైర్‌తో ఒప్పందం కుదుర్చుకున్న మానవ్ సుతార్
- ఇటీవల అఫ్గానిస్థాన్‌పై టెస్టు అరంగేట్రంలోనే అద్భుతంగా రాణించిన యువ స్పిన్నర్
- రెండు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనున్న సుతార్
- సుతార్ రాకతో తమ బౌలింగ్ విభాగానికి కొత్త బలం చేకూరుతుందని వార్విక్‌షైర్ ఆశాభావం
- ఇంగ్లండ్ పిచ్‌లపై అనుభవం సంపాదించేందుకు ఇదో మంచి అవకాశమని సుతార్ వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ యువ సంచలనం, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ కౌంటీ క్రికెట్‌లో అడుగుపెట్టబోతున్నాడు. ఇటీవల అఫ్గానిస్థాన్‌తో జరిగిన టెస్టులో అరంగేట్రం చేసి అద్భుత ప్రదర్శన కనబరిచిన ఈ 23 ఏళ్ల ఆటగాడు, వార్విక్‌షైర్ కౌంటీ క్లబ్‌తో స్వల్పకాలిక ఒప్పందం కుదుర్చుకున్నాడు. రోథెసే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరగనున్న రెండు మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండనున్నాడు.అఫ్గానిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో సుతార్ అద్భుత ప్రతిభ చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 33 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గాను అతడు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 300 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది.తాజా ఒప్పందం ప్రకారం, యార్క్‌షైర్ (జూన్ 12–15), సోమర్‌సెట్‌తో (జూన్ 19–22) జట్లతో జరగబోయే మ్యాచ్‌లలో సుతార్ వార్విక్‌షైర్ తరఫున బరిలోకి దిగనున్నాడు. "మానవ్ సుతార్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉంది. అతని రాక మా బౌలింగ్ విభాగానికి కొత్త బలాన్ని చేకూరుస్తుంది" అని వార్విక్‌షైర్ క్లబ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ అవకాశంపై సుతార్ స్పందిస్తూ, వార్విక్‌షైర్ వంటి ప్రతిష్టాత్మక జట్టులో చేరడం ఎంతో ఉత్సాహాన్నిస్తోందని పేర్కొన్నాడు.రాజస్థాన్‌కు చెందిన సుతార్, తన ఫస్ట్–క్లాస్ కెరీర్‌లో ఇప్పటివరకు 29 మ్యాచ్‌ల్లో

129 వికెట్లు పడగొట్టాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌లోనూ సత్తా చాటే ఈ ఆటగాడు 950కి పైగా పరుగులు సాధించాడు. ఇంగ్లండ్ పిచ్‌లపై లభించిన ఈ అవకాశం, అతని భవిష్యత్ అంతర్జాతీయ కెరీర్‌కు ఎంతగానో దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రూట్‌కు షాక్.. టెస్టుల్లో నెంబర్-1 బ్యాటర్ గా గిల్.. స్థానాన్ని నిలబెట్టుకున్న బుమ్రా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా రిలీజ్ చేసిన వీక్లీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పెద్ద ఊహించని మార్పులు జరిగాయి. లార్డ్స్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫస్ట్ టెస్టులో ఇంగ్లాండ్ 115 రన్స్ తేడాతో కిర్రాక్ విక్టరీ సాధించింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ జో రూట్‌కు మాత్రం గట్టి షాక్ తగిలింది. ఈ మ్యాచులో రూట్ ఘోరంగా ఫెయిల్ అవ్వడంతో తన నెంబర్ 1 టెస్ట్ బ్యాటర్ స్థానాన్ని కోల్పోయాడు. ఏకంగా రెండు స్థానాలు దిగజారి మూడో ప్లేస్‌కు పడిపోయాడు.

**రూట్ అవుట్.. హ్యారీ బ్రూక్ ఈజ్ ద న్యూ కింగ్:**

జో రూట్ ఫెయిల్ అవ్వడంతో అతని టీమ్‌మేట్, ఇంగ్లాండ్ వైస్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ (ఝతీతీఎ దీతీశీశీ) అదరగొట్టి ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నెంబర్ 1 ప్లేస్‌ను కైవసం చేసుకున్నాడు. లార్డ్స్ టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ టీమ్ మొత్తం 140 రన్స్‌కే ఆలౌట్ అయినా.. బ్రూక్ ఒక్కడే ఒంటరి పోరాటం చేసి 56 రన్స్ కొట్టాడు. మరోవైపు ఆస్ట్రేలియా రన్ మెషిన్ ట్రావిస్ హెడ్ మూడో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకాడు.

**ఆఫ్ఘన్‌పై సెంచరీ.. నెంబర్ 1గా శుభ్‌మన్ గిల్:**

అఫ్గనిస్తాన్‌తో జరిగిన వన్–ఆఫ్ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్, 300 రన్స్ తేడాతో మైండ్ బ్లాక్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన శుభ్‌మన్ గిల్ (రాష్ట్రబఎఝఅ +అశ్రీశ్రీ) ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకి 8వ ప్లేస్‌కు చేరుకున్నాడు. దీంతో ప్రస్తుతం టెస్ట్ ఫార్మాట్‌లో అత్యధిక ర్యాంకింగ్ ఉన్న నెంబర్ 1 ఇండియన్ బ్యాటర్‌గా గిల్ నిలిచాడు. ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న యశస్వి జైస్వాల్ ఒక స్థానం దిగజారి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు.

**బౌలింగ్‌లో బుమ్రా బాస్.. ఆల్‌రౌండర్లలో జడేజానే తోపు:**

జస్ప్రీత్ బుమ్రా: ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌కు రెస్ట్ తీసుకున్నా సరే.. కింగ్ జస్ప్రీత్ బుమ్రా తన వరల్డ్ నెంబర్ 1 టెస్ట్ బౌలర్ స్పాట్‌ను పక్కాగా కాపాడుకున్నాడు. ఆస్ట్రేలియా లెజెండ్స్ పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్ కంటే బుమ్రానే టాప్‌లో దూసుకుపోతున్నాడు. ఇక మ్యాట్ హెన్రీ: న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ లార్డ్స్ టెస్ట్ తర్వాత 4వ స్థానం నుంచి నేరుగా 7వ స్థానానికి పడిపోయాడు. దీనివల్ల స్కాట్ బోలాండ్, మార్కో జాన్సెన్, నోమన్ అలీలు ఒక్కో స్థానం పైకి లేచారు. ఇంగ్లాండ్ పేసర్ గస్ అట్కిన్సన్ ఏకంగా 7 స్థానాలు ఎగబాకి 10వ ప్లేస్‌తో టాప్–10 లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఆల్‌రౌండర్స్: ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో ఎలాంటి మార్పులు జరగలేదు.. ఆఫ్ఘన్ మ్యాచ్ ఆడకపోయినా రవీంద్ర జడేజానే వరల్డ్ నెంబర్ 1 టెస్ట్ ఆల్‌రౌండర్‌గా తన బాస్‌గిరిని కంటిన్యూ చేస్తున్నాడు.

# మరో రెండు రోజుల్లో ఫిఫా వరల్డ్ కప్ సందడి.. భారత్‌లో ఎక్కడ చూడొచ్చంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫుట్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అతిపెద్ద క్రీడా పండుగ, ఫిఫా ప్రపంచకప్ 2026కు రంగం సిద్ధమైంది. భారత కాలమానం ప్రకారం జూన్ 12 నుంచి ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈసారి చరిత్రలో తొలిసారిగా 48 జట్లు టైటిల్ కోసం పోటీ పడుతుండటం విశేషం. అమెరికా, మెక్సికో, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ ప్రపంచకప్‌లో మొత్తం 104 మ్యాచ్‌లు జరగనున్నాయి.

**కొత్త ఫార్మాట్‌తో మరింత ఆసక్తి**

ఈసారి టోర్నమెంట్ ఫార్మాట్‌లో కీలక మార్పులు చేశారు. గతంలో ఉన్న 8 గ్రూపుల స్థానంలో ఇప్పుడు 12 గ్రూపులను ప్రవేశపెట్టారు. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. గ్రూపులోని ప్రతీ జట్టు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లతో పాటు, మూడో స్థానంలో నిలిచిన ఉత్తమ 8 జట్లు నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. దీంతో సంప్రదాయ 'రౌండ్ ఆఫ్ 16'కు ముందు కొత్తగా 'రౌండ్ ఆఫ్ 32' దశను కూడా చూడబోతున్నాం. ఈ మార్పుల వల్ల టోర్నమెంట్ మరింత ఆసక్తికరంగా మారింది.

**భారత అభిమానుల కోసం ప్రసార వివరాలు**

ఈ మెగా టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనకపోయినప్పటికీ, దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానుల్లో తీవ్రమైన ఆసక్తి నెలకొంది. తమ అభిమాన ఫుట్‌బాల్ స్టార్లు ప్రపంచ వేదికపై తలపడటాన్ని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. అయితే, టోర్నమెంట్ ప్రసారాలపై ఇప్పటివరకు నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. భారత ప్రేక్షకులు కూడా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**టీవీలో ఎక్కడ చూడాలి?**

భారతదేశంలో ఫిఫా ప్రపంచకప్ 2026 మ్యాచ్‌లను కొత్తగా ప్రారంభించిన 'యునైట్8 స్పోర్ట్స్' నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. మొత్తం నాలుగు ఛానెళ్లలో మ్యాచ్‌లు అందుబాటులో ఉంటాయి. హిందీ కామెంటరీ కోసం 'యునైట్8 స్పోర్ట్స్ 1', 'యునైట్8 స్పోర్ట్స్ 1 హెచ్‌డీ' ఛానెళ్లను చూడవచ్చు. అదేవిధంగా ఇంగ్లీష్ కామెంటరీ కోసం 'యునైట్8 స్పోర్ట్స్ 2', 'యునైట్8 స్పోర్ట్స్ 2 హెచ్‌డీ' ఛానెళ్లు కేటాయించారు.

**లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ?**

ఇక డిజిటల్ వీక్షకుల కోసం, మ్యాచ్‌ల లైవ్ స్ట్రీమింగ్‌ను 'జీ5' (వవ5) యాప్‌లో అందిస్తున్నారు. ఫుట్‌బాల్ అభిమానులు తమ మొబైల్, ల్యాప్‌టాప్ లేదా స్మార్ట్ టీవీలలో జీ5 యాప్ ద్వారా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

# సెల్ఫీ కల్చర్‌పై మహేష్ బాబు రియాక్షన్.. వైరల్ అవుతున్న కామెంట్స్

సూపర్ స్టార్ మహేష్ బాబు సాధారణంగా వివాదాలకు, సంచలన వ్యాఖ్యలకు దూరంగా ఉండే వ్యక్తి. తెరపై ఎనర్జీతో మెప్పించే ఆయన, వ్యక్తిగత జీవితంలో మాత్రం చాలా రిజర్వ్‌గా ఉంటారనే విషయం అభిమానులకు తెలిసిందే. సినిమా షూటింగ్స్, ప్రమోషన్లు తప్పితే మిగతా సమయాన్ని కుటుంబ సభ్యులతో గడపడానికి ఇష్టపడే మహేష్, సోషల్ గ్యాదరింగ్స్ లేదా పార్టీ కల్చర్‌కు కూడా ఎక్కువగా దూరంగానే ఉంటారు. అయితే తాజాగా సెల్ఫీ కల్చర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుత కాలంలో సెలబ్రిటీలకు ఎదురవుతున్న ప్రైవసీ సమస్యల గురించి మహేష్ బాబు తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. అప్పట్లో ఫోన్లలో కెమెరాలు ఉండేవి కాదు. చాలా ప్రశాంతంగా ఉండేది. ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌లో దిగితే ఒక్కొక్కరు సెల్ఫీలు అడుగుతుంటారు. అది తప్పు అని నేను చెప్పడం లేదు. అభిమానుల ప్రేమ, ఉత్సాహం అలాంటిదే. కానీ ఒక స్థాయి దాటితే అది వ్యక్తిగత గోప్యతలోకి వస్తుంది. ప్రతిరోజూ అదే పరిస్థితి ఎదురైతే కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుందంటూ ఆయన చెప్పిన మాటలు వైరల్ అవుతున్నాయి. అభిమానుల పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేస్తూనే, సెలబ్రిటీల పర్సనల్ లైఫ్ ను గౌరవించాల్సిన అవసరం ఉందనే సందేశాన్ని మహేష్ సున్నితంగా తెలియజేసినట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి. సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్ల విస్తరణతో సెలబ్రిటీ– ఫ్యాన్ సంబంధాలు గతంతో పోలిస్తే పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు స్టార్ హీరోలను ప్రత్యక్షంగా చూడటమే అభిమానులకు గొప్ప అనుభూతి అయితే, ఇప్పుడు సెల్ఫీ లేదా వీడియో లేకపోతే ఆ క్షణం అసంపూర్ణంగా భావించే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ఎయిర్‌పోర్టులు, రెస్టారెంట్లు, హాలిడే స్పాట్లు వంటి ప్రైవేట్ సందర్భాల్లో కూడా సెలబ్రిటీలు కెమెరాల మధ్యనే ఉండాల్సి వస్తోంది. మహేష్ బాబు చేసిన వ్యాఖ్యలు ఈ మారుతున్న కల్చర్‌పై మరోసారి చర్చకు తెరలేపాయి. అభిమానుల ప్రేమ ఎంత ముఖ్యమో, అదే సమయంలో వ్యక్తిగత స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమనే అభిప్రాయానికి ఆయన మాటలు బలం చేకూర్చాయి. ఇక సినిమాల విషయానికి వస్తే, మహేష్ బాబు ప్రస్తుతం దర్శక ధీరుడు ఎా. ఎా. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకమైన మేకోవర్‌తో సిద్ధమయ్యారు. అడ్వెంచర్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాను 2027 ఏప్రిల్ 7న రిలీజ్ చేయాలనే టార్గెట్ తో మేకర్స్ ముందుకు సాగుతున్నట్లు సమాచారం. ఒకవైపు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమాలో నటిస్తూనే, మరోవైపు సెలబ్రిటీ జీవితంలో ఉండే సవాళ్ల గురించి మహేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అభిమానుల మధ్య హాట్ టాపిక్‌గా మారాయి. అభిమానుల ప్రేమను గౌరవిస్తూ, తన వ్యక్తిగత ప్రైవసీపై కూడా స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేసిన మహేష్ బాబు మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చించబడుతున్నాయి.



డిజిటల్ మరియు సినీ ప్రపంచాలను జయిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి, అందాల తార ప్రకృతి పావని



తెరపై తనదైన ముద్ర వేస్తున్న మోడల్, నటి మరియు ఫిట్‌నెస్ ఐకాన్ సాక్షి మాలిక్‌ను కలవండి

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965